# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*


**Accu-Prints Congratulates TFAS on Crossing the 500 mark in Telugu Jyoti circulation.**



Award-Winning Essays on "ROLE OF ASIAN INDIAN YOUTH IN NORTH AMERICAN SOCIETY", Pps. 14-17

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

APRIL 1990

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

సంపుటి: 7 ఏప్రిల్ 1990 సంచిక: 4

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

## తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 458-6290

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0376



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట:

ప్రమోదూత ఉగాది అందరికీ ప్రమోదం చేకూరుస్తుందని ఆశిద్దాం. 14,15,16,17 వ పేజీలలో మన సమితి నిర్వహించిన "Role of Asian Indian Youth in North American Society" వ్యాసరచన పోటీలలో విజేతలయిన వ్యాసాలను ప్రచురించాం. ఈ వ్యాసాలు ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తున్నాయి. వీటిపై మీ అభిప్రాయములను తెలుపండి.

మనం, ఆంధ్రజ్యోతి సహకారంతో నిర్వహిస్తున్న చిన్న కథల పోటీ బహుమతుల మొత్తం 1990 కి సి. యస్. మురళి, స్వర్ణ వందూరి దంపతులు, Claremont CA 1991 భూపాలం సురేంద్రనాథ గుప్త, Dallas, Texas విరాళంగా యిచ్చారు. వారికీ, ఇంతకు ముందు, యికముందు సహాయము నందించిన దాతలకందరికీ తెలుగుజ్యోతి, తె.క.స కృతజ్ఞతలను తెలుపుతున్నది. యావన్మంది సభ్యుల సంఖ్య 300 పెరిగిందని చెప్పుటకు సంతసిస్తున్నాం. ఇంతే మరి.

ఇట్లు
కిదాంబి రఘునాథ్

అట్టమీది బొమ్మ: COVER DESIGN

శ్రీశైలదేవాలయ ప్రాకార కుడ్యం...
చిత్రకారుడు: మారేమండ శ్రీనివాసరావు ..శ్రీశైలం.

## విషయసూచిక


1. మా మాట ........ 2
2. ఆఖరి పాట .. కథ ... సోమయాజుల సోదరులు ..... 3
3. కాస్మిక్ కవిత .. గేయం .. పి. వేణుగోపాలరావు ..... 5
4. ... రామకృష్ణశాస్త్రి ... స్కెచ్ .. ఎమ్వీయల్ ..... 7
5. రచయితలను తీర్చిదిద్దిన రామకృష్ణశాస్త్రి .. మల్లాది సూరిబాబు .. 8,9
6. 20 Questions of month .. KV Rao ........ 11
7. అద్దె గృహం .. కథ .. ఉపద్రష్ట కృష్ణప్రియ ...... 13
8. AWARD WINNIN GESSAYS ........ 14,15,16,17
9. లావణ్యలాలస ... కథ .. మత్తి భానుమూర్తి ..... 19,20,21
10. MATRIMONIAL ........ 21
11. రవికిరణం .. గేయం .. R. లక్ష్మీనారాయణ ..... 21
12. ఇందుప్రియ .. సీరియల్ .. పాటిబండ్ల విజయలక్ష్మి .. 23,24,25,26,27
13. నేనూ కవినే .. గేయం .. భావరాజు పరబ్రహ్మమూర్తి .... 27
14. మా ఆవకాయ కత్తిపీట కథ .. కథ ... వి.వి. కృష్ణమూర్తి .... 29
15. యూరోపియన్ ట్రైన్ .. కథ .. వసుంధర ..... 30,31
16. Question of the month ..... 31
17. Answers to 20 questions ........ 32,33
18. కృతజ్ఞతలు, అభిప్రాయవేదిక ...... 33
19. సంచయం .. కథ ... వి. ఎ. మాణిక్యాంబ ..... 34
20. Muncher's guide ........ 36
21. తెలుగుబిడ్డ ... గేయం .. కిదాంబి రఘునాథ్ ..... 36
22. Is there any goodness in the world, Annupama ... 36



PRINTED BY:
ACCU-PRINTS, Inc.
2076 Route 70E., Cherry Hill, New Jersey 08003
(609) 424-3332 ▲ 800-24 ACCU 1 ▲ FAX (609) 424-7407


X


EDITORIAL COMMITTEE:
Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr.Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venkaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==============================


ADVERTISEMENT DONATIONS:
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**************************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# ఆవుపాలు

నేమ ఉదయం వీథి గుమ్మంలో పళ్ళు తోముకుంటూ మాశానా దృశ్యాన్ని.

గుమ్మంలో పాలు పితుకుతున్నాడు ఒక వలభై అయిదేళ్ళ పల్లెటూరివాడు. పాలు పితుకుతున్నప్పుడు వచ్చే 'సుయ్ సుయ్' మన్న శబ్దం లయబద్ధంగా వినవస్తోంది. అయితే విచిత్రమేమిటంటే ఆ ఆవు పై నుంచి కాళ్ళ వరకూ ఒక దుప్పటి కప్పి వుంది. అంటే ఆవు తల తప్ప ఇంకేమీ కనబడడం లేదన్నమాట. మిగతా శరీరమంతా దుప్పటి లోపల వుంది. పాలు పితికే వాడి చేతులు ఆ దుప్పటిలోనే కదులుతున్నాయి. పాలు పోసే గుండిగ కూడా రెండు మునుకుల మధ్యన చేర్చి ఆ దుప్పటి లోపలనే వుంచాడు పాలవాడు.

ఏమిటా వింత పద్ధతని పాలవాడిని అడుగుదామనుకున్నాను. కాని ఇంతలో పీతాంబరం బావ కూడా పళ్ళు తోముకుందికి బయటికి రావడంతో అతడినే అడిగాను నా సందేహాన్ని.

"అదా! సహజంగా పాలిచ్చే ఆవులకు రకరకాల అలవాట్లుంటాయి. కొన్ని ఆవులు కుడితి తాగుతూనే పాలిస్తాయి. ఒక్కొక్క ఆవు రోజా ఒకడు పితికితేనే పాలిస్తుంది. మరెవ్వర్నీ పాదుగు దగ్గరకు కూడా రానివ్వదు. ఒక్కొక్క ఆవు తన పెయ్యని నాకుతూనే పాలిస్తుంది. ఇలా పల్లెటూళ్ళలో పాలిచ్చే ఆవులకు రకరకాల అలవాట్లుంటాయి. కాని ఆ కిష్టుడిగాడి ఆవుకి సిగ్గెక్కువట. పాలు పితుకుతున్నప్పుడు ఎవరైనా చూస్తే దానికి నచ్చదట. ఎవరైనా చూసేలా పాలు పితికితే వాడి మొహం మీద తంతుంది. అందుకే అలా దుప్పటి కప్పి పాలు పితుకుతాడు. మన వాకిట్లోనే పాలు పితికి నాలు గిళ్ళకీ పోసి వెళ్ళిపోతుంటాడు" చెప్పాడు పీతాంబరం బావ.



ఈ అలవాటు నాకు విచిత్రంగా అనిపించింది. మర్నాధు అదే సమయానికి పళ్ళు తోముకుంటున్నాను. ఇంతలో ఊహించని సంఘటన జరిగింది. పెద్ద పెట్టున గాలి వీచడంతో దుప్పటి ఎగిరి పోయింది. అప్పుడు ఆశ్చర్యంతో నా కళ్ళు పెద్ద వయ్యాయి. గుండిగ పూర్తిగా పాలతో నిండి పోయింది. పాలు పితకడం ప్రారంభించి రెండు నిమిషాలు కూడా కాలేదు. అప్పుడే గుండిగ ఎలా నిండిపోయింది? అదికాదు నా ఆశ్చర్యానికి కారణం. కిష్టుడు కంగారుగా మళ్ళీ దుప్పటి తెచ్చి దాని మీద కప్పాడు.

నేను కిష్టుడి దగ్గరికెళ్ళి కోపంగా అడిగాను— "ఏమిటీ మోసం?"

కిష్టుడు భయపడి నా కాళ్ళు పట్టుకుని అన్నాడు. "బాబ్బాబు. మీకు దండం పెడతాను. దయుంచి ఇప్పుడు చూసింది ఎవరికీ చెప్పకండి. ఇక్కడ ఆవు పాలకి గిరాకీ ఎక్కువ. గేదెపాలకి ధర పలకదు. నాకు గేదెలు తప్ప ఆవులు లేవు. ఇదిగో... దీన్ని మచ్చిక చేసుకుని నాటకం ఆడుతున్నాను"

"మరి... పాలు...?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఇవి గేదె పాలే... ఇంటి నుంచి తెచ్చి ఇక్కడ పితికినట్టు నటిస్తాను."

"మరి ఆ పాలు పితికిన శబ్దం?"

పెదాలు కదలకుండా ఆశబ్దం నోటితో చేసి చూపించాడు.

నాకు మరి నవ్వాగలేదు. నేనీ మోసానికి ఏకైక సాక్షిని. అయినా ఎవరికీ చెప్పలేదు. కారణం- నేనా ఇంటికి చుట్టపు చూపుగా వచ్చిన తాత్కాలిక అతిథిని.

పని పూర్తయ్యాక కిష్టుడు నడిపించుకుపోయాడు తన ఆవుని- కాదు 'ఆవు' అని అతడు ప్రజలను నమ్మించిన 'ఎద్దు'ని.

— సోమయాజుల సోదరులు


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**
The Trendsetters in diamond & Gold jewelry



**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.

Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**

*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636




JEWELRY PIONEERS IN U.S.A. & INDIA

At your Home or
At our Show Room

మీ సౌకర్యం కొరకే
మీ గృహంలో లేదా మా షోరూములో

**SAVITA RAMACHANDANI**

**సవితా రామచందాని**

*offers*
ద్వారా

**Imported 22 Karat GOLD JEWELERY from**

**INDIA / SINGAPORE / FAR EAST**

ఇండియా, సింగపూర్, ఫార్ ఈస్ట్ నుండి
దిగుమతి చేయబడిన

*New and Latest designs*

22 క్యారెట్ బంగారపు నగలు

**"DESIGNS NOT GENERALLY AVAILABLE IN ANY STORES"**

మీకు నచ్చే, అందరిని మెప్పించే బహుమతులకై

***Ideal gifts for people in India***

న్యూజెర్సీలో:
*In New Jersey:*
యస్. కే. రామచందాని
S K Ramachandani
గెలాక్సీ జ్యూయలర్స్
GALAXY JEWELERS
New Port Central Mall
న్యూపోర్ట్ సెంట్రల్ మాల్, జెర్సీ సిటీ
Jersey City, NJ 07031

న్యూయార్క్‌లో
*In New York:*
సవిత రామచందాని
Savita Ramachandani
34-33 75వ వీధి
34-33 75TH STREET
Jackson Heights
జాక్సన్ హైట్స్, న్యూయార్క్
New York

మీరు విచ్చేసే ముందు
మాకు ఫోను చేస్తారుకదూ

*201 626-6200*

*718 429-5230*

BY APPOINTMENT ONLY

# సమీక్ష

## కాస్మిక్ కవిత

**కవితా సంకలనం రచయిత: పెమ్మరాజు వేణుగోపాలరావు. పేజీలు: 73. వెల రూ. 20 లు. ప్రతులకు: శ్రీమతి జి. సుభద్ర, యం.ఐ.జీ. 178, లాసన్స్ బే కాలని, విశాఖపట్టణం - 530 017**

కవీ, శాస్త్రవేత్త - ఈ ఇద్దరూ సౌందర్యాన్ని ఆరాధించేవాళ్లే. కవి సత్యాన్ని భావనా ప్రపంచంలో ఊహించి వర్ణిస్తే, శాస్త్రవేత్త వస్తు రూపంలో దర్శించి విశ్లేషిస్తాడు. సత్యమనే నాణేనికి కవీ, శాస్త్రవేత్త - ఈ ఇద్దరూ బొమ్మా బొరుసూ లాంటివాళ్లే. ఈ ఇద్దరికీ వైరుధ్యం లేదు కాని వైవిధ్యం ఉంది, వైభిన్న్యం ఉంది.

పెమ్మరాజు వేణుగోపాలరావుగారు సృష్టిలోని సత్యాన్ని రహస్యాన్ని శాస్త్రవేత్త దృష్టితో విశ్లేషించి, భావుకుని దృష్టితో దర్శించారు. మానవుడు ఎన్ని పోకడలు పోయినా, ఎన్ని ఆటలు ఆడినా విశ్వమానవ కల్యాణమే ధ్యేయంగా మనలుకోవాలని పెమ్మరాజువారు నిష్కర్షించారు.

'కాస్మిక్ కవిత' - ఈ కవిత సంకలనంలో మనకు శాస్త్రీయ పారిభాషిక పదాలు కొన్ని కనపడతాయి. సంకలనం శీర్షికలోనే 'కాస్మిక్' అనే పారిభాషిక పదం కనపడుతుంది. ప్రచురణకర్తలు వాడిన "భౌతిక శాస్త్ర పద్యకవి" అనే ప్రయోగం కాని, ఆవంత్స సోమసుందర్‌గారి "శాస్త్రీయాంశాల భూతలం నుంచి ప్రాదుర్భవించిన కవిత్వ కళ" అనే పీఠిక కాని పాఠకులకు 'కొంచెం గాభరా కలిగించవచ్చు. కాని నేరుగా కవితలను చదివే పాఠకులకు ఎలాంటి షాక్ కలగకుండా, ఆహ్లాదమే కలుగుతుంది; ఆలోచనామృతమే సిద్ధిస్తుంది.

"కాస్మిక్ కవిత" సంకలనంలో నాలుగు భాగాలున్నాయి. కావ్య సుందరిలో 17. కనక్షన్లులో 6. భావక్షేత్రంలో-10. కాస్మిక్ సూత్రాలులో 7 మొత్తం 40 కవితలున్నాయి ఈ సంకలనంలో.

పెమ్మరాజు వేణుగోపాలరావు గారు సత్యశోధనతో పాటు సౌందర్య దర్శనం, శివ ప్రతిష్ఠాపన ఆకాంక్షిస్తారు. సృష్టి రహస్యాలు కనుగొనే శాస్త్రజ్ఞుడు, ప్రకృతి సౌందర్యాన్ని ఆరాధించే కవీ - పెమ్మరాజువారి 'ఆనందమందిర నివాస యోగ్యత' పొందగలిగే అదృష్టవంతులు [నా కలలో కల - 2 పే. 9] "ప్రేమించగలిగే మనసులకే నా ఫలకంలో పరావర్తనం. [మాట్లాడిన అద్దం - పే. 15] అని కవి అంటున్నాడంటే కవి ఈ ప్రపంచ అస్తిత్వానికి ప్రేమ అనివార్యమని భావించాడని తెలుస్తుంది.

వైజ్ఞానిక ప్రపంచంలోని కనెక్షన్లు కనిపించేవి. కాని భావ ప్రపంచంలోని కనెక్షన్లు కనిపించనివి. "పరిపక్వమయిన మమతల మధ్య కనిపించని కనక్షనులెన్నో" [పే. 26] ఉంటే వాటిని పరస్పరం జోడించి మనిషికీ మనిషికీ మధ్య ఏర్పడ్డ అగాధాన్ని మమతల వంతెన ద్వారా పూడ్చగలగాలని ఆశిస్తాడు కవి.

పెమ్మరాజు వేణుగోపాలరావు గారి కవితలో శాస్త్రీయ వివేచన, హృదయ స్పందన ఈ రెండూ అనునాగ ఐక్యమయ్యాయి.

పెమ్మరాజువారికి మానవునిపై నమ్మకం, మానవత్వం పట్ల ప్రేమాదరాలు పుష్కలం. ఆయన దైవత్వాని కంటె మానవత్వానికే పట్టం కట్టారు.

**"నా చెవులకు మరొకటి వినబడకుండా**
**తుంబుర నారదాది ముని వీణల మోతలు**
**నన్నొంటరిగజేసి మూలబడేసి**
**నన్నొక అజ్ఞానంలో బంధించాయి**
**నాకు తెలియని వెన్నో జరిగిపోతున్నాయి**
**ఈ దైవత్వం నా కొద్దు**
**నా కెప్పుడు నరావతారం?"**

విష్ణుమూర్తి స్వగతం - పే 58]

అస్పష్టతకు అవకాశంలేని, క్లిష్టతకు తావివ్వని 'కాస్మిక్ కవిత' చందవతగ్గ రచన.

**ఘట్టమరాజు**

---

**SELECTIONS FROM " COSMIC KAVITA"**
**BY P.VENUGOPALA RAO**

## మాట్లాడిన అద్దం

నాలో నీకేమిటి కనిపిస్తోంది?
అస్తమాను నాకేసెందుకు చూస్తావు?
నేనొకమామూలు అద్దాన్ని
సాధారణపు గాజుపలకని
కొంచం పాదరసం మిశ్రంచేసి
వెనుకవైపు వెండిమాలామా చేశారు
నాపై పడిన కాంతి కిరణాలన్నీ
నన్ను కాదని తిరిగి పోతూంటాయి.
వదులు చేతులలో నాజీవితం
శత శకలాల ఛిన్నా భిన్నం
వెనుకవైపు అట్టపెట్టి
అంచుకట్టి ఫ్రేముకట్టి
మేకుకేసి తీగకట్టి
గోడమీద వేలాడమని
బంధించారు మానవులు.

స్నానాల గదుల గోడలపై
వేడినీటి ఆవిరిపొగలన్నీ
ఆవరించి మబ్బులు కప్పి
నాకు మసకలు కమ్ముతాయని
నాదేవుడు నాకు చెప్పలేదు

లేపరు కాంతి కిరణాలు
నన్నడ్డెట్టుకు పరావర్తించి
మారణకిరణాలుగా మారి
నాకు మచ్చ కలిగిస్తాయని
నా జాతకంలో ఎవరు రాశారు?

నీ పేరేమిటి? నీ జాతకమేమిటి?
నీ మంచితనానికి నిదానమేమిటి?
నీకు మనసిచ్చి నిన్ను ప్రేమించే
మనసొక్కటి మరొక్కటుంటేనే
నాలో నీరూపం ప్రతిబింబిస్తుంది.
ప్రేమించగలిగే మనసులకే
నా ఫలకంలో పరావర్తనం
నా పారదర్శక స్ఫటికాకారంలో
ప్రేమికునికి కనిపించేది
తన శరీర ఆకృతేకాదు
తన మనసున నిలచిన ప్రేమాకృతికూడా
నేనొక తీర్మానం చేసుకున్నాను
నేనిక అందరికీ అద్దాన్నికాదు
నాకు నచ్చిన స్వచ్ఛంద జీవికే
నాదర్పణం అర్పణం

**For copies of COSMIC KAVITA please contact**
**Dr.P Seshu Sarma,2707 Rangewood Dr.N.E.Atlanta,GA. 30345**

## లోకానికే మనసు

ప్రశాంతమగు కాసారంలో విశ్రాంతమున్న జలముల
బొమ్మరాయొకటి విసరి తనప్రతిబింబం కదిలించానని
ఆకాశం అలిగింది.

పవన తరంగ స్పర్శకు ఉయ్యాలలూగు కొమ్మల చివరల
నిలచిన సౌందర్య పుష్పముల దరిజేరి అడ్డు వచ్చానని
భ్రమరం కోపించింది.

సెలయేటి నీటివాగులో పరుగెత్తు పరిశుద్ధజలముల
కాగిలవు పడవొకటినేసి ప్రకృతిని వెక్కిరించానని
ప్రవాహమే కసిరింది.

మనసిచ్చి మాటాడినమనసును నామనసున ప్రతిష్టించి
భావపుష్పముల పూజించి నవదేవతను కల్పించుకున్నానని
మర్త్య లోకం ఈర్ష్యపడింది.

ఆకాశంలో మేఘమై
భ్రమరానికి రెక్కనై
ప్రవాహానికి వేగమై
లోకానికే మనసునై
అవతరించే అవకాశమొస్తే
అలిగి కోపించి కసరి ఈర్ష్యపడే
ఈప్రపంచం ఏమంటుంది?

---

[ పి. వేణుగోపాల రావు గారు
Decatur, GA మనకు పంపిన పద్యాలు





- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# ఓహో! వచన రచనకు మేస్త్రి
# సాహో! రామకృష్ణశాస్త్రి

—ఎమ్వీయల్



'రామకృష్ణశాస్త్రిగారు సముద్రుడి కంటే గొప్పవాడు. తనలో ఎన్నో నిధి నిక్షేపాలున్నా గొప్పవాడి నంటూ సముద్రుడిలా ఘోష పెట్టడు. రామకృష్ణశాస్త్రిగారు అగస్త్యుడికన్నా గొప్పవాడు. అగస్త్యుడు సాగరాలను పుక్కిటపట్టి వదిలి పెట్టేశాడు. శాస్త్రిగారు భాషా సముద్రాలను తనలోనే నింపెట్టుకున్నారు.' అని మల్లాది రామకృష్ణశాస్త్రిగారికి అంజలి ఘటించారు ఆరుద్ర.

సంజె వేళ గోదారి గుసగుసల సడి వింటూ, బంగారం సింగారించిన భీమేశ్వరాలయ శిఖరం చూస్తూ అలనాడెప్పుడో స్వామి సన్నిధిని గజ్జె కట్టిన సాని పాపల సరస సల్లాపాలు ఊహిస్తే ఆ అలల్లో, తళతళల్లో, తళుకుల్లో రామకృష్ణ శాస్త్రిగారి కథలు మిలమిల మెరుస్తూ కనిపిస్తాయి. పారిజాత వృక్షాన్ని పలకరిస్తే ఓపినన్ని పూలు - ఆపరాని పరిమళాలు; అలాగే రామకృష్ణశాస్త్రి గారు పానగల్లు పార్కులో సభలు తీర్చిన కృష్ణరాయుడు - సన్నజాజుల తావి, కనుసన్న జాజులకైపు తెలిసిన శ్రీనాథుడు. చిరునవ్వూ, సిగరెట్టు పెదవుల మీదా; కవిత్వం, మానవత్వం కన్నులలోనా మెరిసే మల్లాది - మీగడ తోడు బెట్టినట్టున్న పడుచు పిల్లల పాల బుగ్గలు మీటి వెన్న మనసు దోచి గుండె గుడిలో కొలువుండే సాముల కథలు చెప్పిన ఆసామి.

దేవుణ్ణయినా రారా! నాన్నా! అని పిలిచే ఆత్మీయతతో పాటలు రాసిన మల్లాది - శ్రోతలకు వగరు గల చింత చిగురు, పొగరు గల చినదాని సొగసు రుచి చూపించారు. "నారీ నారీ నడుమ మురారీ! హరికీ హరికీ నడుమ వయారీ" అని ప్రేక్షకుల మీద పన్నీటి జల్లు కురిపించారు.

కన్యాశుల్కం చిత్రంలో తన లెక్చర్లకు లొంగని బుచ్చమ్మ కోసం చింతించే గిరీశాన్ని ఓదారుస్తున్నట్టు "పక్కన మెరిసే చక్కని ముక్కకు చక్కిలి గింతా లేదేం గురుడా - కంచు మోతగా కనకం మోగదు నిదానించరా నరుడా! పండంటి పిల్లకు పసుపు కుంకం నిండు కున్నదేం గురుడా- దేవుడు చేసిన లోపాన్ని నీవు దిద్దుకు రారా నరుడా'! అని దిద్దడం' మీద అందమైన 'పన్నే'శారు.

"వెన్నెల దీవల్లే - మెరుపూ తీవల్లే ఏడు మల్లె పూల ఎత్తు తూగే బంగారు పాప- ఎక్కడిదీ అందం ఎవ్వరిదీ ఆనందం"!

"బలే బలే పావురమా! గడుసూ పావురమా; ఎగరాలి సరదా తీరగా పావురమా"

"ఒంటరొంటరిగా పోయేదానా ఒక మాటా వినిపో"

"ఆ సొగసేమో, ఆ మనసేమో" వంటి చక్కటి చిక్కటి పాటలు "రేచుక్క" చిత్రంలో రాసిన మల్లాది "రాజ నందిని'లో "చక్కిలి గింతల చల్లగాలిలో సంపంగి ఘుమాయింపు" అందించారు.

"కార్తవరాయుని కథ"లో "పాల కడలిలో పాప పానుపున సిరుల జవరాలు సరసన నిలువగ - సరసాలలో మైమరచే మీ పరవశమే దీవెన కావలె- ఆనంద మోహన - ఖగరాజ వాహన" అనే మంచి ముత్యాన్ని, "రహస్యం" చిత్రంలో "యక్షగానం" వంటి విలువైన రత్నాన్ని సృష్టించారు.

## చిరంజీవి మల్లాది

"చిరంజీవులు" చిత్రంలో మల్లాది "సెంబాదం పప్పు, కలకండ ముక్క" కలిపి తిన్నట్టుండే తియ్యటి పాటలు రాశారు.

"అలవారి అబ్బాయి అంటు నాటంగ కలవారి అమ్మాయి పూయించు పూలు - నాటిన కొమ్మకు మాటొక్క చివురూ, మాటొక్క చివురుకు ముక్కోటి పూలూ- ఎంచక్క ఎంచక్క" అన్నది ఎంచక్కని పాటో "చిక్కిలింత చిగురు సంపంగి గుబురు చినదాని మనసు - మనసైనా చినదానికి, అందానికి కనుసైగ మీద మనసు" అన్నది అంచక్కని పాట-

ఆ చిగురు వాడిపోయి, ఆ సంపెంగ రాలినప్పుడు

"కనుపాప కరువైన కనులెందుకో - తనవారు పరులైన బ్రతుకెందుకో చిరజాబి శిలపైన రాలేందుకే మరుమల్లె కెంధూళి కలిసేందుకే" అని గుండెలతో పాటు రాబండలు కూడా కరిగే పాట రాశారు.

"తెల్లవార వచ్చె తెలియక నా
సామి మల్లి పరుండేవు లేరా" అనే పాట - వెన్నెల రేల రెల్లు వెన్నెల గాలి వెల్లువ చూపినట్టు తెల్లారు జామున శృంగారంగా ఆ వేణుగోపాలుని ఆలయంలో వేణువుతో పాటు ధ్వజస్తంభం మీద పక్షుల కలకల లతో చిరుగంటల గలగలలు విన్నట్టు - నచ్చిన చిన్నది చెవిలో గుసగుసమన్నట్టు వుంటుంది.

"మల్లి పరుండేవు మసలుతు
వుండేవు మారాము చాలింక
లేరా-
కలకలమని పక్షి గణములు
కదిలేను కల్యాణ గుణధామ
లేరా-
తరుణులందరు దధి చిలికేటి
వేళాయె దైవ రాయా
నిదుర లేరా-"

అనే ఈ పాట చివరి వాక్యం తెలుగు భాషకు కొలికి పూస-

"నల్లనయ్యా రార; నమిగన్న వాడా
బుల్లి తండ్రి రారా బుజ్జాయి రారా
నాన్నా; మీ అమ్మ గోపెమ్మ
పిలిచేను - వెన్న తిందువు
గాని రారా..."

మీగడ తీసి తోడుబెట్టినట్టున్న ఈ పాట మల్లాది రచనకు మచ్చుతునక.

<u>తెలుగు జ్యోతిలో</u> <u>సరికొత్త</u> <u>శీర్షిక</u>: మన తెలుగు సంస్కృతి వికాసానికి మహామహులెందరో స్వచ్ఛందంగా సేవ చేశారు. వారి జీవిత విశేషాలు, సమకాలీన పరిస్థితులను తెలుసుకోవడం వల్ల, మన జీవన విధానాలను రూపొందించుకునేందుకు తగిన అభిప్రాయాలు, అవకాశాలు కనపడటం కద్దు. అవేగాక, ఈ మహామహుల సంతతి వారు ఈ దేశంలో ఎంతో మంది వున్నారు. వారి అభిప్రాయాలు కూడా సేకరించదలచుకున్నాం. ముందుగా శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారి పుత్రిక శ్రీమతి బులుసు సర్వలక్ష్మి; బులుసు సూర్యనారాయణ దంపతులు MORRIS Plains, NJ లో గత 35 సంవత్సరములుగా వుంటున్నారు. మొదట్లో మన తెలుగువారి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ సంస్కృతి వికాసానికి తోడ్పడ్డారు.

# రచయితలను తీర్చిదిద్దిన మల్లాది రామకృష్ణశాస్త్రి - జ్ఞాపకాలు - మల్లాది సూరిబాబు

తెల్లటి పంచ, ఉత్తరీయం, లాల్చీ. బలిష్టమైన శరీరం. ఎప్పుడూ చిరునవ్వు చిందే ముఖం. ఒక చేతిలో పుస్తకం. ఇంకో చేతిలో గోల్డు ఫ్లేక్ సిగరెట్టు. తాంబూలంతో ఎరుపెక్కిన పెదవులు. అందరిమీదా ప్రేమ. అందరితోనూ స్నేహం. ఇది మా నాన్నగారు "మల్లాది రామకృష్ణ శాస్త్రి" గారి స్వభావం. ఆయన్ను తలచుకోగానే నా మనసులో మెదిలే రూపమిది.

1905వ సంవత్సరంలో మా నాన్నగారు "మల్లాది" వారి వంశంలో జన్మించారు. మల్లాది నరసింహశాస్త్రి గారికి కనకవల్లి గారికి జ్యేష్ఠ పుత్రునిగా జ్యేష్ఠ మాసంలో, జ్యేష్ఠా నక్షత్రంలో జ్యేష్ఠుడిగా పుట్టారని పెద్దలు అంటారు. చిన్నప్పటి నుండి కూడా చదువు అంటే శాస్త్రిగారికి ఎంతో ఇష్టం. ఎందుకంటే తమ తాతగారైన "చల్లా రామలింగశాస్త్రి గారు" అప్పటికే లబ్ధప్రతిష్ఠుడూ, అనేక భాషల్లో నిష్ణాతుడుగా పేరుపొందినాడు. ఈ రామలింగశాస్త్రి గారు నైజాం వారికి మన పురాణ గాథలను ఉర్దూలోకి అనువాదం చేసి వారికి హరికథలుగా వినిపిస్తూ ఉండేవారు. "భగవద్గీత"ను కూడా ఉర్దూలోకి అనువదించిన మహానుభావుడు ఆయన. ఈ తాతగారి ప్రభావం రామకృష్ణశాస్త్రి గారిమీద ఎంతగానో ఉన్నది.

ఎప్పుడూ చదువుకోవాలి. తెలుసుకోవాలి. ఎన్నో విషయాలు తెలుసుకోవాలన్న ఆకాంక్ష మనసులో ఆయనకు నాటుకుపోయింది. అన్ని విషయాలలోనూ ఆయన ముందే. నాన్నగారు చిన్నప్పుడు ఫుట్‌బాల్ ఆడేవారు. టెన్నిస్, బ్యాడ్‌మింటన్ అంటే ఆయనకు చాలా ఇష్టం. అప్పుడప్పుడూ బిలియర్డ్స్ కూడా ఆడేవారు. తీరిక సమయాలలో పేకాడేవారు. "కోమటి దివాలా" అంటే ఆయనకు ప్రాణం. చదరంగం అంటే విపరీతమైన ఆసక్తి ఉండేది.

పదమూడు సంవత్సరాలు నిండక ముందే ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షకు సిద్ధమయితే స్కూలువాళ్ళు వయసు చాలదని ఒక సంవత్సరం బలవంతంగా ఆపేశారు. ఎస్.ఎస్.ఎల్.సి చదువుతూ ఉండగానే అందరికంటే చురుకుగా చలాకీగా అందరికళ్లలో పడ్డాడేమో, "బందరు"లో జమిందార్లని పేరుగాంచి, సాహిత్యవేత్తగా, దాతగా విద్యావేత్తగా ఎంతో పేరుప్రఖ్యాతల నార్జించిన "పురాణం సూరిశాస్త్రి" గారు వారు తమ ఏకైక కుమార్తెనిచ్చి వివాహం చెయ్యటానికి రామకృష్ణశాస్త్రి గారి తండ్రి గారితో మాట్లాడారు. అటు వారూ, ఇటు వారూ ముందు నుంచీ బంధువులే. పెళ్లి నిశ్చయమైంది. సంపన్నుల ఒక్కతే కూతురు. అఖండంగా పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఒక రోజున రామకృష్ణశాస్త్రి గారు తన స్కూలు మిత్రులను వెంటబెట్టుకొని పెళ్లి ఏర్పాట్లను చూడటానికని బయలుదేరి వెళ్లారు. అంతటితో ఆగక అక్కడ ఉన్న కొబ్బరి చెట్లు ఎక్కడమే గాక పందిరి ఎక్కబోయారు. చిచ్చర పేసుకొని మరీ! అక్కడ మనుషులు వారిస్తూ ఉంటే "బుల్లయ్య" అనే అతను శాస్త్రిగారి వెంటపడి కొట్టబోయాడు. అది తన పెళ్లే అని, తన మామగారిల్లని చెప్పినా అతడు నమ్మక ఈయనను బయటదాకా తరుముకుంటూ తీసుకొనివెళ్లాడు. ఆ మనిషి ఈయన ఆ ఇంటి అల్లుడుగా వచ్చినప్పుడు అందరికంటే మిన్నగా సేవలు చేసినవాడూ, అభిమానించినవాడు. మా నాన్నగారు ఎప్పుడూ ఈ విషయం చెప్పి మమ్మల్ని నవ్విస్తుండేవారు.

వివాహం జరిగింది. బందరు "నోబులు కళాశాల"లో ఇంటర్‌మీడియెట్ చదవడం ప్రారంభించారు. ఈ చదువులు అంతగా అక్కరకురానివి ఆయనకు ముందుగానే తోచిందో ఏమో! అన్యా మనస్కంగా ఉండేవారు. భార్య కాపురానికి రావడం, సంసారం -- వీటన్నిటితో మనస్సు అంతగా విద్య మీద లగ్నమయ్యేది కాదు. పరీక్షాహాలుదాకా వెళ్లడం, పరీక్ష వ్రాసీ వ్రాయకుండా రావడం జరుగుతూ వచ్చింది. ఆయనలో ఒక రకమయిన నిర్లిప్తత చోటుచేసుకొంది. నోబుల్ కాలేజీలోనే బి.ఏ చదివారు. బి.ఏలో ఆయన అభిమాన విషయం ఫిలాసఫీ. తెలుగు, సంస్కృతం అంటే ప్రత్యేక శ్రద్ధ కనపరిచేవారు.

మాస్తుండగానే శాస్త్రిగారికి సంసారం ఏర్పడిపోయినది. నలుగురు పిల్లల తండ్రి అయినారు. నరసింహశాస్త్రి, రాజ్యలక్ష్మి, సర్వలక్ష్మి, మారిబాబు. ఉద్యోగం చేయడం, డబ్బు సంపాదించటం నాలుగురాళ్ళు వెనుకేసుకోవడం అందరూ చేసే పనే. ఆయనకు ఈ రకమైన ఆలోచన ఎప్పుడూ కూడా రాలేదు. అనంతమైన విద్య. అంతులేనటువంటి విద్యా సాగరాన్ని ఎట్లా మథించడం? తను విద్యాంసుడెట్లా కావడం? తను పండితుడెట్లా కావడం? ఆయన కెప్పుడూ ఇవే ఆలోచనలు.

మదరాసు వెళ్లారు. ప్రెసిడెన్సీ కాలేజీలో ఆ రోజుల్లోనే ఎం.ఏ తెలుగు, ఎం.ఏ సంస్కృతం చదివారు. తెలియకుండానే తనకి ఏ భాష ప్రారంభించిన అతి సులభంగా అది ఒంట బట్టేది. ఒక కొత్త భాష నేర్చుకుంటున్నట్టు గాకుండా ఏదో పాత భాషను పునశ్చరణ చేసినట్లుగా అనిపించేది. దానికితోడు పెద్దల సాంగత్యం.

కళాప్రపూర్ణ వేలూరి శివరామశాస్త్రి గారు, విశ్వనాథ సత్యనారాయణగారు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారు, శ్రీపాద కృష్ణమూర్తిగారు, ముట్నూరి కృష్ణారావుగారు ఇలా ఎందరో మహానుభావుల సాంగత్యంలో సాహిత్యలోకంలో మహోన్నత సాహిత్య శిఖరాగ్రాలను అధిరోహించగలనన్న ఆలోచన వచ్చింది.

మనసులో ఏదో మార్పు వస్తోంది. ఉద్యోగం చేయమనీ, వ్యాపారం ప్రారంభించమనీ ఎంతెంతమంది ఎన్ని సలహాలిచ్చినా ఆయనకవేవీ రుచించేవిగావు. తండ్రికి మాస్తే చల్లమారిన ఆస్తి. మామగారికి బోలెడెంత జమీ. ఎందుకు చెయ్యాలి ఉద్యోగం! ఈ కాలంలో విద్యార్జన చేస్తే ఈ జన్మకు సార్థకత ఉంటుంది గదా అన్నదే ఆయన ఆలోచన.

విద్యాభ్యాసం చేస్తుండేవారు. మిత్రులతో చర్చలు జరిపేవారు. కనబడిన ప్రతి పుస్తకాన్ని చదివేవారు. వారి దగ్గర ఉన్న లైబ్రరీలో ఆయన సంపాదించినవీ, కొన్నవీ, మిత్రులకు ఇచ్చినవీ కూడబెట్టినవీ ఒకేచోట చేర్చినట్లయితే దాదాపు ముప్పయి వేల పుస్తకాల వరకూ ఉండవచ్చునని అంచనా. తను చదవడమేగాక తన మిత్రులతోనూ తెలిసినవాళ్లతోనూ గూడా ఆయన ఆ పుస్తకాలను చదివించేవారు. ఈ విధంగా శాస్త్రిగారి వల్ల అనేక మందికి సాహిత్యాభిరుచి ఏర్పడినది.

వేదాలు, ఉపనిషత్తులు తప్ప ఆనాడు సాహిత్యం లేదా? సంస్కృతంలో ఈ పది మందేనా కవులు? ఇంతకు ముందు 'కవులు' లేరా? ఈ ఆలోచన ఆయనకి వచ్చినప్పుడు ఆయన తీవ్రంగా ఆలోచించారు. అదృష్టవశాత్తూ ఇవే ఆలోచనలతో రీసెర్చి చేస్తున్న డా. మాలతీ సేన్‌తో వారికి పరిచయం కల్గింది. సంస్కృతంలో మరుగునపడిపోయిన కవుల గురించి ఎంతోకాలం వీరిరువురూ పరిశోధనలు జరిపారు. దాన్ని మాలతీ సేన్‌గారు ఒక కలకత్తా యూనివర్సిటీకి తన థీసిస్‌గా అందజేశారు.

ఇవేగాక అర్ధమాగధి భాషలు తెలుసు. సంస్కృతం తెలుసు. బౌద్ధ మత ప్రబోధానికి మూలభాష అయిన పాళి భాషతో కూడా పరిచయం ఉంది. వారి మనసు పాళిభాషపై మరలింది. ఈ భాష ఆయన శాస్త్రీయంగానే నేర్చుకొన్నారు. బుద్ధుడి రచనలో త్రిపిటిక అంటే ఆయనకు చాలా ఇష్టం. బౌద్ధమత సారాంశం సిద్ధాంతం ఎన్నో కూడా త్రిపిటికలో ఉన్నాదని ఆయన అనేవారు.

రామకృష్ణశాస్త్రిగారు బహుభాషా పండితుడు. ఒకసారి ఒకరు ఆయన స్వంతకం కోరగా ఆయన అతనికి అనేక భాషలలో ఒక తాలూకు చినలిక్రమపై సంతకాలు పెట్టినారట. ఒకవైపు పూర్తిగా పెట్టి మరొకవైపు సగానికిపైగా పెట్టినారని ప్రతీతి.

పన్నెండు సంవత్సరాలు నిండక ముందు ఆయన చేసిన రచన ఆ రోజుల్లో "భారతి"లో ప్రచురితమైంది. ఆనాడు అలా ప్రారంభించిన రచన 1965 నాటికి ఉన్న పత్రికల న్నింటిలోనూ ఎప్పుడో అప్పుడు శాస్త్రిగారి రచనలను ప్రచురించటం జరిగేది. ఎన్నో కథలు, ఎన్నెన్నో కవితలు, నాటకాలు, వారి రచనలు పుంఖానుపుంఖాలుగా వెలువడ్డాయి. నాకు తెల్సినంతవరకు సుమారు మూడు వందలకు పైగా ఉంటాయని అంచనా.

ఆయనకో సరదా ఉండేది. నాన్నగారి మిత్రులందరూ గూడా సాహిత్య ప్రియులే. సాహిత్యంలో ప్రవేశం ఉన్నవాళ్లే. కానీ మనసులో భావాలకి అక్షర రూపం ఇవ్వలేక సతమతమవుతున్న ఆ వ్యక్తులకు ప్రోత్సాహమిచ్చి రచయితలుగా తీర్చిదిద్దాడు "వెంపటి నాగభూషణం" "సోమనాథ చెరిట్యూల్" గారు వీరందరూ గూడా నాన్నగారి స్నేహంలో ప్రభావితమయ్యి రచనలు చేసినవారే. అంతేగాక వీరి రచనా విధానాన్ని, శైలిని అనుకరించి కూడా కొంచెము రచనలు చేశారు. "చింకంతం కథలు" అనేవి ఆ రోజుల్లో వచ్చాయి. అందులో నాన్నగారి భాష మీద చమత్కారంగా రాసినది "ఆనాటికే పౌరలే" అనే కథ.

"కృష్ణదేవరాయల" ఆస్థానమూ అప్పించక మానదు. "ముక్కపాటి నరసింహశాస్త్రి గారు", "నోరి నరసింహశాస్త్రిగారు", "తల్లావఝల శివశంకర శాస్త్రిగారు" ఇలా ఎందరో ఎందరెందరో! ఎవరేమి చెప్పినా వినేవారు.

నాన్నగారు అందరితో సమానంగా ఉండేవారు. చిన్నవారిలో చిన్న వాడిగా, పెద్దవారిలో పెద్దవాడిగా ఉండేవారు. ఆయన అన్ని ఆటలూ ఇష్టపడేవారు.

ఒకరోజు పిల్లలతో కలిసి "క్రా-బిళ్ళా" ఆట ఆడుతున్నప్పుడు ఇద్దరు 'ప్రొడ్యూసర్లు' ఆయనను కలవటానికి వచ్చారు. వచ్చినవారు ఈయనను ఆట మధ్యలో పలకరించడం ఇష్టపడక అలా చూస్తూ ఉండిపోయారు. ఆటలయిన తరువాత నాన్నగారు ఆ వ్యక్తులను పలకరించి లోపలకు తీసుకొని వెళ్లారు. వచ్చిన వ్యక్తులిద్దరూ అసలు విషయం మరచిపోయి ఆ ఆటలో ఉన్న మెలకువలను గురించి మాట్లాడటం ప్రారంభించారు.

అనుక్షణం సరస్వతీ దేవిని నమ్ముకొన్న వారికి లక్ష్మిపై అంత మనసుండదేమో? డబ్బు సంపాదించాలనే తాపత్రయంగాని ఆరాటంగాని నాన్నగారికి ఉండేవి కావు. డబ్బు వస్తుండేది. ఇబ్బంది ఉందని ఎవరైనా అడిగితే లేదనేవారుగారు. అడిగితే డబ్బురాదని దానికీనా ఇచ్చేవారు. ~~ఎప్పుడిచ్చేప్పుడే నిశ్చయమూ వచ్చేదు. ... వస్తుండేవారు.~~ ఈయన ఇస్తూండేవారు. బిడ్డలు తనంతవారయ్యారు. వారు రచనలు చేస్తున్నారు. సంసారాలను ఏర్పరచుకొన్నారు.

కొడుకులు ఉద్యోగాలు చేస్తున్నారు. కూతురు వివాహం చేసుకొని అమెరికాలో స్థిరపడింది. ఇంటి దగ్గర ఉండటానికి భూ వసతి ఉంది. స్వగృహం ఉంది. అన్నీ చూసుకుపోవడానికి చక్కటి ఇల్లాలు ఉంది.

## చలనచిత్ర రచన

వద్దనుకుంటూనే, అక్కర లేదు అంటూనే నాన్నగారు దాదాపు ఇరవయి చిత్రాలకు మాటలు, పాటలు, కథ వ్రాశారు. "చిన్నకోడలు", "రేణుక", "రాజనందిని", "జయభేరి", "చివరకు మిగిలేది", "గౌరీ మహాత్యం", "వీరాంజనేయ", "రహస్యం", "స్వర్ణమంజరి", "జ్ఞానేశ్వర్", "కృష్ణరాయబారం" ఇలా ఎన్నో చిత్రాలు. ఇవేగాకుండా శ్రీ "సముద్రాల రాఘవాచార్యులు" గారితో కలిసి ఆచార్యులుగారి పేరుమీద ఎన్ని రచనలు చేశారో వారికీ, వీరికీ గుర్తులేదు. ఆ జంట కవుల లోంచి ఉద్భవించినవి అప్పటికీ ఇప్పటికీ శాశ్వతంగా మిగిలినవి "దేవదాసు" చిత్రంలోని పాటలు. నాన్నగారు రాసిన "చిరంజీవులు" సినిమా లోని పాటలకు తెలుగు చలన చిత్ర చరిత్రలో అతి గొప్పవిగా పరిగణించబడినవి.

అనేకమంది వచ్చేవారు. ఆయనకు ఏమన్నా ఇద్దామన్నదే వారి కోరిక. నాన్నగారు వ్రాసిన "సువర్ణసుందరి" చిత్రం ఇరవయి అయిదు కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకుంది. ప్రొడ్యూసర్లకి, డిస్ట్రిబ్యూటర్లకి వల్లమాలినంత లాభం వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన వ్యక్తులందరికీ గూడా శాశ్వతమయిన కొన్ని బహుమతులు ఇద్దామని వారు ఉబలాటపడ్డారు. నాన్నగార్ని వెతుక్కుంటూ వచ్చారు. వారి ఉద్దేశం శాస్త్రిగారికి ఒక ఇల్లు కొని ఇద్దాము అని. ఒక కారు బహుమతిగా ఇద్దామని, భయపడుతూనే వచ్చి ఆయనను బతిమిలాడుతూ అడిగారు. "నేను చేసిన పనికి మీరు తోచినంత ముట్టజెప్పారు. మీ లాభనష్టాలతో నాకు నిమిత్తం లేదు" అని నవ్వుతూ తోసిపుచ్చారు.

రచనలో అన్ని ప్రక్రియలూ చేసినా, ఒక ప్రక్రియ మాత్రం మిగిలిపోయింది చాలాకాలం. చిన్న కథల మీదున్న మక్కువగాని, వ్యాసాలమీద ఆయనకున్న శ్రద్ధగాని ఎందుకనో 'నవల'ం మీద కేంద్రీకృతం కాలేదు.

1950లో అనుకుంటాను ఒకసారి నేను మద్రాసు వెళ్లినపుడు "ఏం వ్రాస్తున్నావ్?" అని నాన్నగారు నన్ను ప్రశ్నించారు. "కథలేమైనా రాస్తున్నావా" అని అడిగారు. "లేదండీ. నవలొకటి రాస్తున్నాను" అన్నాను. "మూడు నాల్గు తరాలకు సంబంధించిన నవల యిది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనదేశంలో జరిగిన మార్పులను తెలియబరుస్తూ ఈ నవల వ్రాద్దామని నా ఉద్దేశం" అని జవాబిచ్చాను. అంతమటుకూ వ్రాసినది చదివి వినిపించగా ఆయన నవ్వి "బాగుంది. అట్లాగే సాగనీయ్" అని ఒక అపూర్వమైన సలహా ఇచ్చా డు.

"అన్ని పాత్రలూ నీ చేతిలో పెట్టుకోవద్దు" పాత్రల చేతిలో నువ్వుండు. అవి మాట్లాడతాయి. నడుస్తాయి. నవ్విస్తాయి. ఏడ్పిస్తాయి. జీవిస్తాయి. అదే నువ్వు చిత్రించు. అంతేగాని వాళ్లనొక ప్రేమలో ఒదిగించవద్దు" అని చెప్పారు.

బహుశా రచయితగా ఆ సలహా నన్నెంతో రాపాడింది. ఇదంతా చెప్పి "నేను గూడా ...

ఎప్పటినుండో నాన్నగారి ఉద్దేశంలో తను పుట్టి పెరిగిన ఈ కృష్ణా తీరం, ఈ సీమలో ఉన్నటువంటి మహనీయుల చరిత్రని తను శాశ్వతంగా పుస్తకబద్ధం చేస్తే బాగుండునన్న ఆకాంక్ష ఉండేది.

ఆ ప్రయత్నంగానే ఒకేసారి కృష్ణా గోదావరి లాగా రెండు మహత్తరమైన రచనలు ప్రారంభమయ్యాయి. మొదటిది "కృష్ణాతీరం" రెండవది "తేజోమూర్తులు".

బందరు చుట్టుపక్కల ఉన్న వాతావరణం, నాగరికత, దాని చరిత్ర దీంట్లో సజీవ ంగా, సహేతుకంగా సత్య స్వరూపంగా చిత్రించడమే ఈ రెండు రచనల ముఖ్యోద్దేశం.

రచనలు సాగుతున్నాయి. చిత్రాలు వ్రాయనంపినడవి జనం చూస్తున్నారు. శిష్యులు వీర్పస్తేరు. ఇన్ని ఉన్నా కానీ ఆయన మాపు ఎప్పుడు కూడా "ఇహం" దాటి "పరం" మీదికే వెడుతుండేది. లౌకికమైన విషయాలకంటే అలౌకిక విషయాల్లో ఆసక్తి ఎక్కువ ఉండేది.

అది 1960వ సంవత్సరం. అన్ని సంవత్సరాల లాగానే ఆ ఏడు కూడా "ఆంధ్రపత్రిక" వారు "కథానిక" పోటీ ఏర్పాటుచేశారు. నేనుగూడా ఓ కథ వ్రాసాను. ఆ కథ పోటీలో నెగ్గలేదు గానీ ప్రచురణకు స్వీకరించారు. ఆ కథ అందంగా ప్రచురించడం జరిగింది. "బాపు"గారు చక్కటి బొమ్మ వేశారు. కథ మరుకుగా సరదాగా జరిగింది.

మామూలు అలవాటుగానే నా కథ ప్రచురణకు స్వీకరించగానే నాన్నగారికి ఒక కాపీ పంపాను. కథలో మార్పుల గురించి చేర్పుల గురించో నాన్నగారి దగ్గరనుంచి ఉత్తరం వ స్తూండేది.

ఈసారి వచ్చిన ఉత్తరం కొంచెం ఘాటుగానే వచ్చింది.

"మీరు సూరిబాబు అనే పేరుతో కథలు వ్రాస్తున్నారా" అని ఘంటశాల వెంకటేశ్వరరావు నన్నడిగారు. అతడే కాదు అందరి ఉద్దేశ్యమూ కూడా నీ పేరుతో నే కథలు వ్రాస్తున్నానని... అనుకరణలోగానీ, అనువాదంలోగానీ ఏ విధమైన ప్రజ్ఞ లేదు. గొప్పదనం లేదు... నీకు నువ్వుగా సొంత రచనలూ, సొంత శైలి సృష్టించుకున్నప్పుడే రచయితగా నీవు స్థిరపడేది... అలంకారంగా పెట్టుకున్నంత మాత్రాన అరువు సొమ్ము మనది కాదు."

అంటూ నాన్నగారు ఉత్తరం వ్రాసారు.

వయసు, అనుభవం లేకపోవడం మూలంగా కోపం వచ్చింది.

కాలం గడిచింది.

నాన్నగారు చెప్పిన మాటల్లో ఎంత యదార్థం ఉందో తెలిసివచ్చింది.

"నువ్వు బాగా రాస్తే నేను రాసానంటారు. బాగా రాయకపోతే రామకృష్ణ శాస్త్రి కొడుక్కి ఏమీ రాదు అని దూషిస్తారు. రెండు విధాలా నీకిబ్బందే. నువు సూరిబాబుగానే కథలు వ్రాయి. అప్పుడే నీకు లాభం. ఎప్పు డైనా నిన్ను ప్రజలు గుర్తించవచ్చు. ఈ సూరిబాబు తండ్రి రామకృష్ణశాస్త్రి అని" అది గూడా నా కర్తవ్యం కాలేదు.

"ఏదోలే ఈయనిట్లా చెప్తుంటాడు. ఆయనకు తెలికగా ఉన్నా మనకు అర్థం కాదు" అని సరిపెట్టుకున్నాను.

కాలం గడుస్తోంది. జనం రావడం తగ్గించేశారు. నాన్నగారు ఎక్కువ సమయం పూజలో, ఉపాసనలో గడిపేస్తున్నారు. మౌనముగా ఉండేవారు. ఏదో చదువుతూ ఉండేవారు.

ఎప్పుడోగానీ ఈ చలనచిత్రాలకు సంబంధించిన పనిచేసే వారు కాదు. ఆయన చివ రగా స్వీకరించిన కథలలో ముఖ్యమైనవి రెండు (1) రహస్యం (2) వీరాంజనేయ. ఈ రెండు చిత్రాలూ వారికి నచ్చినవి కావడంవల్ల వారు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. రహస్యం చిత్రాన్ని వారొక నవలగా భావించారు. దానికోసం అహోరాత్రులు కృషిచేశారు.

ఎప్పుడూ లేనిది నాన్నగారు మందులు వేసుకోవడం ప్రారంభించారు. డాక్టర్‌గారు ఇంటికి వచ్చిపోతుంటేవారు. చిన్న దుర్గతేనని భావించాం. రాయపేట హాస్పిటల్ నుండి జనరల్ హాస్పిటల్‌కి తీసికెళ్ళాం. పరిస్థితి మరీ అంత బాగా లేనట్లు డాక్టర్లు ధృవ పరిచారు.

అన్నీ జరుగుతున్నాయి. డాక్టర్లుచూస్తున్నారు. ఐహిక సంబంధాలతో విసుగెత్తిన నాన్నగారు 1965 సం. సెప్టెంబర్ 12వ తారీకునాడు ఈ బంధాల నుండి దూరంగా వెళ్లిపోయారు.

పరమాత్మమీద ఆయనకున్న దృష్టి పరం మీద ఆయనకున్న ఆలోచన, ఆయన మరణించిన మూడు సంవత్సరాల తరువాత "రహస్యం" చిత్రం చూశాక తెలిసింది. ఆయన తన భావాలని ఈ విధంగా బహిర్గతము చేశారు.

తనువు కానిదేది. తనదైన దేది?
తనలోన తానైన తన రూపమేది?
జగమంత అణువేది?
అణువంత మహిమేది?
ఆది లోపలదేది?
ఆద్యంతమేది?
మూడు తీగల మీద మనసి మీటగ
ఒక్క ముగిరేకు కోలాహల మేది?
ఏడు వన్నెల పంజరమేది?
పంజరానా చిక్కి — పట్టశక్యముకాని
పంచవన్నెల రామచిలుకేది?
చీకటుల కావలి
చిక్కని వెలుగేది?
వెలుగుకూ మూలమే తళుకేది?
తళుకులో దాగిన మిడిమేలమది యేది?
ఏది తెలియని వానికెదురయ్యేదేది?

అని ఆలోచిస్తూంటే తన్ను గురించి పట్టించుకునే తీరిక ఆయనకుండేది కాదు.

..........

..........

రేడియోలో ప్రసారంలో క్షణం అంతరాయం.

"ప్రముఖ రచయిత, తెలుగు చలనచిత్ర రంగ సాహిత్యానికి ఎనలేని సేవ లొనరించిన శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి గారు — మదరాసు గవర్నమెంటు హాస్పిటల్‌లో కొద్ది నిముషాలు క్రితం మరణించారని తెలియజేయుటకు విచారిస్తున్నాం."

**- మల్లాది సూరిబాబు**

(ఆంధ్రభూమి, ఏప్రిల్ 1988, ఆదివారం దినపత్రికనుండి కృతజ్ఞతలతో పునర్ముద్రితం. రచయిత అనుమతితో. శ్రీ.శ.)

Contd from P.

శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రి గారి పిల్లలు

1. మల్లాది నరసింహ శాస్త్రి, All India Radio, HYD. (Retd.) - పుస్తక ప్రియులు
2. మల్లాది సూరిబాబు : రచయిత, అనేక భాషలు తెలుసు, వరుసటం (వా యటం అంటే సరదా ఉండేది - ముఖలేఖ్యం.
3. ములుసు (సర్వ) లక్ష్మీ - గృహిణి, మాన్ స్ట్రీల్లో ఉంటారు.
4. యనమండ్ర రాజ్యలక్ష్మి, చిన్నవయస్సులో చనిపోయారు.

---

శ్రీ సర్వలక్ష్మిగారి,
ఉగాది దీవెనలు - నాన్న.

" అల్లావారి పస్పులంటిన
అరుణ రాతి చిన్నారి దీర్ఘపాదం "

---

(శ్రీమతి లక్ష్మిగారిని ANECDOTES పత్రికా సంకలం పంపమంటే ఈ చిన్ని మందారాన్ని పంపించారు.

మీకు తెలిసిన తెలుగు మహావ్యక్తుల సంతతి యిక్కడున్నా మొదల మాకు తెలియ జేయండి. — శ్రీ.శ. —

---

విలేకరి మంత్రితో : మీరు మురికివాడల నిర్మూలనకు ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

మంత్రి : మురికివాడల్లో వున్నవారందరికీ సెంటు సీసాలు పంచిపెడదామనుకొంటున్నాము.

"దేశంలో 'పేదరికం'పోవాలంటే మార్గమేమి?" అడిగాడు మాస్టారు.

"ప్రతి ఒక్కరికి 'భాగ్యలక్ష్మి' లాటరీ తగిలితే సరి!" చెప్పాడు పంపత్.

# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes every month, 20 selected questions on one subject and provides answers elsewhere in this issue. Some are interesting, some educational, and some tricky. Last month we dealt with BODIES OF WATER-PART I. This month we will continue with BODIES OF WATER-PART II. As you all know, water covers 70.9% of earth's surface, leaving a meagre 29.9% land surface. Water is the most important constituent of everything living - life has to resolve around water all the time, one way or other. Without water, no living creature can survive; yet it is made up of simple hydrogen and oxygen molecules.
Now for the questions in Part II-BODIES OF WATER ...

1. Name all the resources you can get from the oceans.
2. Can you get electricity from the oceans?
3. Where do you get the highest waves?
4. Is "Dead Sea" a sea ? Where is it?
5. Which is the biggest lake and where is it?
6. Which is the biggest US lake?
7. Which is the longest straights?
8. Which is the narrowest straights?
9. Which is the broadest straights?
10. What is a seaquake?
11. What are the ill effects of polluting the seas/oceans?
12. Which city produces highest amount of sea pollution?
13. What is an abyss ? What is a trench?
14. What is a continental shelf?
15. How does a coral reef occur?
16. Amongst all the seas/oceans, which is the warmest?
17. Name the top 10 largest seas of the world.
18. "Deep under" is cold, but do you have any warm spots deep in the oceans?
19. Which is the highest situated lake in the world?
20. Does Dead Sea have any marine life?

Answers on page no..32 & 33.......

CONVIENIENT ONE STOP SHOPPING
VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S
WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS
24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS
All our products are fully guaranteed!
548-4111

Jesal Sari
LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS
548-4110

EDISON APPLIANCES
House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special:$18.99 per Tape.
494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA
1692 Oak Tree Road Edison, NJ

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

మ్యాజెర్పీ కథల పోటీలో 150 రూపాయిలు బహుమతిగా అందుకున్న కథ

# అది గృహం

"ప్రియమైన అన్నయ్యకి —

నమస్కారాలు. నాన్నగారు వృద్ధాప్యంలో మనవి నిరాకరించి ఆ వూళ్ళో పడి వుండడం ఏమీ బాగుండలేదు. బుద్ధులు చెపుతూ పంతులుగారు, పాలేరు వీరయ్యా ఉత్తరాలు వ్రాస్తున్నారు. ఎంత పెద్ద పేరు! ఎంత అప్రతిష్ఠ! ఉండడానికి యిల్లు వుండడం వల్ల కదా ఆయన మన మాట వినకపోవడానికి కారణము. అది అమ్మివేస్తేగానీ కదిలిరారు. పెద్దగా ధర రాదుగానీ, కొద్దిగా వచ్చినా పిత్రార్జితం కదా గుర్తుగా ఏదైనా కొనుక్కుందాము. ఆయనకి నచ్చ చెప్పి ఏదైనా ఏర్పాటు చేయవలసినది. మన యిద్దరి దగ్గరా ఎక్కడైనా హాయిగా తన జీవిత చరమ భాగాన్ని ఆయన గడపగలరు.

— సీతారాముడు



— ఉపద్రష్ట కృష్ణప్రియ

ఆ వుత్తరం చదవడం నాలుగోసారి. మడిచి జేబులో పెట్టుకున్నాను. సీతారాముడు చెప్పింది నిజమేనని పిస్తోంది. అమ్మ పోయి నాలుగేళ్ళయింది. అయినా ఆయన అక్కడే కాలక్షేపం చేస్తుంటే, గత ఏడాది తద్దినానికి వెళ్ళినప్పుడు తామిద్దరూ తమతో రావలసినదిగా బ్రతిమలాడారు. సీతారాముడు నిరాహార దీక్ష మొదలుపెడతానని బెదిరిస్తే బలవంతాన కదిలి వెళ్ళారు ఆయన.

సీతారాముడి భార్యకి సికింద్రాబాదు దగ్గర ఓ పల్లెలో ఉద్యోగం. వీడికి సికింద్రాబాదులో బేంకు ఉద్యోగం. పిల్లలు స్కూళ్ళ కెళ్ళిపోయే వయసువాళ్ళు. అంతా బిజీ వారే. నెల రోజులనాడే "నాన్నగారు బోరై పోతున్నారు. మాకు మరీ రెండు గదులేకదా. ఇరుకు ఫీలవుతున్నారు. నీ దగ్గరికి పంపుతున్నాను. ఆయన సుఖంగా వుండడమే కదా మనకి కావలసినది" అంటూ కార్డు రాసి పడేశాడు. మర్నాడే నాన్నగారు రైల్లో దిగబడిపోయారు. నాకు తెలియదూ - సీతారాముడు డబ్బు మనిషి. వాళ్ళావిడ చిక్కి చిక్కి మరీ దాస్తుందిట. ఎక్కడో అపార్టుమెంటు కొనుక్కుంటున్నారుట. ఇద్దరి జీతాలూ దాచేస్తున్నారు. ఇంట్లో లేని వస్తువు లేదు. వాడు ఆయన్ని వుంచుకుంటాడని నేను అనుకోలేదసలు. ఇక నాన్నగారు నా దగ్గరే మరి. ఏం చేస్తాను. తప్పదు కదా! నాకు కాలేజీలో పంతులుద్యోగం. పిల్లలు ముగ్గురు. మా ఆవిడ బాగా ఆస్తితో వచ్చిందిలెండి. మరి ఆవిడ హోదాకి తగ్గట్టు వుంటుంది మా యిల్లు. మరి ఆవిడ సెత్తనమేలెండి. ఆవిడకి డబ్బు యివ్వడం వరకే నా డ్యూటీ. కాలేజీ కాంగానే అలా క్లబ్బుకి వెళ్ళడం, రాత్రి పదింటికి యిల్లు చేరడం, మా ఆవిడ పడేసే మెతుకులు కతికి మంచంపై వాలడం - యిదీ నా దినచర్య.

మా యింట్లో ఎవరికి వారికి స్పెషల్‌గా గదులున్నాయి లెండి. నాన్నగార్కి స్టోరు గది ఖాళీ చేయించింది మా యింటావిడ. రోజులు బాగానే గడుస్తున్నాయి. రాగా రాగా ఏవేవో ప్రాబ్లమ్స్ చిన్నవే లెండి, నా దృష్టిలోకి రాసాగాయి.

నాన్నగారు పొద్దున్న నాలుగ్గంటలకి లేచి రామనామ సంకీర్తన మెల్లగా మొదలుపెట్టేవారు. మా ఆవిడకి అప్పుడే కాస్త నిద్ర ఎక్కువగా పడుతుందిట. విసుక్కునేది.

మనమూ ఆలోచించాలి కదా మరి!

ఆయనకి మెత్తగా అన్నం కావాలి. మా యింట్లో బియ్యంలా వుంటేగానీ ఎవరూ తినరు. వేరేగా అన్నం వండడానికి వంటావిడ ఓ యాభై ఎక్కువ అడిగింది. కష్టమే కదా! నాన్నగారు సద్దుకుంటే బాగుంటుందనిపించింది నాకు.

టి.వి.లో హరికథలు, పురాణాల్లాటివి ఆయన సరదా పడేవారు. అలాటివి మా ఆవిడకి పల్లెటూరి నాటంగా కనిపిస్తాయి. అసలు పెట్టనివ్వదు. విన్నా విసిగిపోతుంది ఎక్కడైనా. రాత్రి పదయ్యాక మెల్లిగా పెట్టుకునేవారాయన. ఆవిడకి నిద్రపట్టడం మొదలయ్యే గంట కదా అది. మరెలా!

అప్పుడప్పుడూమా ఆవిడ లేడీస్ క్లబ్బు ఫ్రెండ్స్‌కి పార్టీ యిస్తుంటుంది. ఓసారి ఓ ఆవిడ పచ్చిమిరపకాయ కొరికి శివతాండం ప్రారంభించిందిట. నాన్నగారు పంచదార పట్టుకొని యిచ్చారుట. ఆవిడ "మీ కుక్‌కి సమయస్ఫూర్తి ఎక్కువేనే" అందిట.

మా ఆవిడ ఆ రాత్రే ఆయన్ని దులిపేసింది - "నలుగుర్లోకీ పంచకట్టుతో రాకూడదని తెలియదా?" అని.

'నిజమే కదా. పెద్దాయన అర్థం చేసుకోవద్దూ' అనిపించింది నాకు.

తెల్లారేటప్పటికల్లా స్టోర్ రూం ఖాళీగా వుంది. తన పల్లె వెదుతున్నట్లు ఓ కాగితం.

ఓ రకంగా బాగానే వుందనిపించింది. కానీ వూళ్ళో నెధవలకే బాధ ఎక్కువైపోయింది.

"పెద్దాయన్ని కనిపెట్టి చూస్కోండి బాబూ అనో, పిల్లల్ని కన్నా, వాళ్ళు పెద్ద వయసులో ఆధారం అవుతారా?" అనో విసుర్లు.

సీతారాముడు చెప్పినట్టుగా యిల్లమ్మితే గానీ సుఖం లేదు. వెంటనే నాన్నగారి దగ్గరకు బయల్దేరాను. అసలు సంగతి ఎలా ఎత్తాలో ఆయన్ని చూశాక బోధపడలేదు. ఆయన పెట్టిన అన్నం తిని భోషాణం పెట్టె మీద వాలాను. పైరగాలి రివ్వున వచ్చి నాకు జోల పాడింది.

మెలకువ వచ్చేటప్పటికి నాన్నగారు ఎవరితోనో మాట్లాడుతున్నారు. బయటికి వచ్చాను. సపోటా చెట్టు క్రింద నట్టి మీద కూర్చున్నారాయన. కొబ్బరి చెట్ల మొదట్లో వీరయ్య కూర్చున్నాడు. మందార, గన్నేరు, నందివర్ధనం, గరుడవర్ధనం, నాగమల్లి చెట్లు యింటి నిండా వున్నాయి. అవి రకరకాల రంగుల్లో పూలు పూస్తూ, ఆ వాతావరణం నామటుక్కి నాకే ఎంతో అందంగా, ఆహ్లాదంగా కనిపించసాగింది. మాది పెద్ద పెరడూ, వాకిలీ వున్న యిల్లు లెండి, ఇల్లు పూరిల్లు అయినా. నాన్నగారి గొంతు నెమ్మదిగా వినిపిస్తోంది-

"వీరిగా! జీవితం ఒక పూర్తి రోజులాటిది. వృద్ధాప్యం సాయంకాలం లాటిది. ఆహ్లాదంగా నాలుకుర్చీలో కూర్చుని ఒక పుస్తకం చదివినట్టుగా, జీవితంలోని ప్రతి సంఘటననీ నెమరువేసుకోవలసిన వయసిది. పార్వతీ, నేనూనలభై యేళ్ళు కలిసి జీవితాన్ని పంచుకున్నాం. ఈ పరిసరాల్లో ఎక్కడో తాను వున్నట్లే అనిపిస్తుంది నాకు. ఈ చెట్టూ, చేమా, ఈ వాకిలీ గడపా, దేవుడి గదీ అన్నీ సజీవ చిత్రాలు నా దృష్టిలో. నాకిది స్వర్గంతో సమానం. పిల్లలు అభిమానంగా నన్ను రమ్మంటారు గానీ, నేనే పోలేనురా" అని ఆయన అంటూంటే నా కళ్ళు మసకలు బారాయి. మమ్మల్ని నిలితి పెట్టకుండా ఆయన వీరయ్యతో మాట్లాడిన తీరు నా గుండెని పిండినట్లయింది. నాలో ఎక్కడో మనిషి కదిలినట్లయింది. వెంటనే యింటికి బయలుదేరాను. మర్నాడే సీతారాముడికి కార్డు రాసిపడేశాను.

"తమ్ముడూ

మనవన్నీ కొంపలు. నాన్నగారు వుంటున్నది యిల్లు. దాన్ని మరమ్మత్తు చేయిద్దామనుకుంటున్నాను. ఓ మనిషిని ఆయన సేవకి పెడదామనుకుంటున్నాను" అని.

**THE FOLLOWING ARE THE WINNING ENTRIES OF THE ESSAY "ROLE OF ASIAN INDIAN YOUTH IN NORTH AMERICAN SOCIETY." Telugu Fine Arts Society congratulates the winners. TFAS also thanks the judges Dr. JAGAT MOTWANI, Dr. JYOTHI BAROT, Dr. SUSILA GIDWANI-BUSCHI AND Dr. ROMESH DIWAN. TFAS also thanks our youth Mr. Sapan Polepalli for his initiative to conduct this competition and Dr. K. V. Rao for making these competitions a reality. Our thanks are also due to Mr. V. N. Prakash of Jewels India for the Prize Amounts and all others who have contributed liberally towards all other expenses.**

FIRST PRIZE:

ANITHA MURTHY (11th Grade)
25 IRON WOOD DRIVE
MORRIS PLAINS, NJ 07950

I have lived in America all my life. Therefore, I went to American schools with other American children. In this environment, I began to compare myself with other children, especially the color of my skin. It would bother me that I had brown skin and others had white. Sometimes I believed my family and I did not wash ourselves properly. However, as time went on, I learned more of my culture and ethnic background and realized my skin was not a hindrance but a help. It made me unique from others. It symbolized my race and culture, that of an Indian.

As an Indian, I found that I have two major roles in North American society. One is to open the minds of my fellow Americans not to be prejudice against any race. The other is to reflect the values I have learned through my culture onto them; in my everyday actions, to exemplify the wholeness and morality of my heritage.

The first of these roles is perhaps the most difficult. Stereotyping people based on their cultural background is a common practice. Jews are often thought of as being rich and educated. Blacks and Hispanics are commonly thought of as not affluent and uneducated. Orientals are known for being "math geniuses". These are just some examples of how North American society places appellations on different ethnic groups.

Even Indians are stereotyped. This is what I wish to educate my American brothers and sisters on. I want to teach them that not all people exemplify their stereotype. For example, a few years ago, I was standing at the bus stop with some American friends and they began talking about another Indian girl who lived down the street. They said "she was dumb for an Indian." They thought all Indians were intellects and geniuses. I told them that was not true, that every person was different regardless of their ethnic background. I found this as an important role to stop others from stereotyping and to be more ecclectic.

Another part of "opening the minds of my fellow Americans" is to teach them that prejudices and bigotry against any race, not only Indian, is wrong. Because my skin was fairer than other Indian girls, many Americans had a hard time determining my race. Therefore I was fortunate enough not to get teased or mocked a great deal for being an Indian as some other children were. However, when I saw other kids being made fun of because of their race, I realized my role as an Asian youth should be to help prevent bigotry or racism from spreading, since I am a minority myself. When I saw my younger cousin being teased by some American children, I ran to his defense and told them that what they were doing was disgusting and wrong. They later apologized and never teased my cousin further. This was very gratifying to me becasue I had served my purpose as an Asian Indian youth.

As gratifying as "opening the minds of my fellow Americans" is, teaching others the values of my heritage is perhaps the most fulfilling. Through my every-day actions I impart and relfect morals my culture has instilled in me. For example, I was taught all my life to study and work hard and I would be successful in life. This was especially stressed in my culture and my parents conveyed it to me. I reflected this as an example to other Americans. Whenever I did well on my tests or received a good grade on a paper, my American friends would ask me how come I did so well. I would tell them education is very important to me and I try to study as much as possible. My friends would realize that education was a value of the Indian culture and this would serve part of my role as an Asian youth in a North American society.

Another value that I reflected is to respect elders at all times. This value was stressed in the Indian culture, especially in the Hindu religion. If I became angry at my parents, I would yell at them, but I never said harsh words or called them names. I had to show respect for them because they were elder to me. When an American friend of mine asks me why I avert maligning adults, I simply thell them I was raised to treat elders with kindness. This is surprising to them, but they honestly understand the impact my culture has on me and in turn respect me. This is another example of my role in North American society, to reflect the values of my culture.

My culture has proven to be a dominant force that has formed much of my personality and judgement. Growing up in a North American society, it has helped me to assimilate in the mainstream as well as instill significant values. My purpose as a Asian Indian youth is clearly to help Americans accept and appreciate people of different cultures (not only the Indian) and understand the morals that go along with those ethnic backgrounds, through my everyday actions. If I continue opening the minds of others and reflecting the values of my heritage, I can grow as a person. This in total will help me serve my role as an Asian youth in a North American society to the best of my capabilities.

SECOND PRIZE

SUMEET JAIN (10th Grade)
3-CASSINO PLACE
ST. JOHNS, A1A 3X3
NEW FOUND LAND, CANADA

In this essay I shall discuss the specific role the Asian Indian youth of North America should play in society. As you will see our willingness to be open-minded plays an important part in what I think our role in society should be.

Let us try to understand some relevant definitions of the terms of the topic statement. Asian Indian youth of North America are the youth of Indian origin who are citizens of the U.S. or Canada. Their parents being either born in India or of Indian origin. The society of North America being the people of North America, the majority being of European origin.

In order to make better understood my views on our role in society I will present some preliminary information to introduce my arguments. A culture consists of the moral and religious views, the artistic heritage and social traditions of the people of that

culture. We are the product of two great cultures. The two cultures to which I refer to are the culture of the West and the culture of India. We live in a western culture by which we are greatly influenced at the same time we are also influenced to a varying extent by the Indian culture. The food, dress, artistic traditions, social customs, moral and religious views of each culture greatly influence us. In some cases we come across opposite social and religious customs as well as different types of food, dress and artistic traditions. We ask ourselves 'What should we follow?' Should we accept completely all western traditions and practices and in doing so dismiss our Indian heritage? Or should we do opposite and alienate ourselves, in some cases further, from society. That is the dilemma we are each faced with at different points in our life.

I propose that we should do neither. I believe that we have an obligation to both cultures. We live in a western society therefore we have to follow certain western practices and accept cultural influences. Yet at the same time we shold be eager to learn about our native culture and we should proudly accept it as a part of our heritage.

బెడ్ దగ్గరగా వెళ్ళిన మనోహర్ చేతిని తన రెండు చేతులమధ్యా వుంచుకొని "బాబూ! మనోహర్! నన్ను.... నన్ను క్షమించండి.... నేను ఇందుకు తీరని ద్రోహం చేశాను. దానికి కారణం నాకు ప్రియాదేవిపై వున్న కక్ష"

"ఆమెపై మీకెందుకు కక్ష? ఆమెపై కక్ష వుంటే ఇందు విషయంలో నాన్ని కోరుకోవడమెందుకు?"

"అదంతా జరిగిపోయిన ఓ పీడకలలాంటిది బాబూ. ప్రస్తుతం నాకు ఇందుపై ఎలాంటి కోపమూ లేదు. ఆమె గతాన్ని నీకు చెప్పి ఆమెకు మేలు చేయాలనే సదుద్దేశ్యంతోనే నిన్నిక్కడికి పిలిపించాను. ఇందు నా ముఖం చూడటానికి యిష్టపడదని నాకు తెలుసు కనీసం చావబోయేముందైనా ఓ మంచి పని చేద్దామనే నిన్నిక్కడికి పిలిపించాను.

నేను ప్రొడక్షన్ అసిస్టెంట్‌గా చిత్రపరిశ్రమలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రొడక్షన్ మేనేజర్‌ను అయ్యాను. అలా నేను పెరగటానికి ఎందరమ్మాయిల జీవితాలను మెట్లుగా వాడుకున్నానో నాకే తెలుసు.

అమాయకంగా ముగ్ధమోహనంగా జీవితంపై ఎన్నో కలలతో ఆర్టిస్టు కావాలని పెద్దలకు తెలీకుండా చెన్నపురి మహాపట్టణంలో అడుగు పెట్టింది ఓ అందాల అపరంజి బొమ్మలాంటి పదహారేళ్ళ అమ్మాయి. ఆమెను నమ్మించి నా ఆశ్రయానికి చేర్చాను. గొర్రె కసాయివాడిని నమ్మినట్లు ఆ అమ్మాయి నన్ను నమ్మింది. నన్ను దేవుడిచ్చిన అన్నయ్యగా భావించింది. నేనూ ఆమెనుంచి ఆశించింది ఆమెద్వారా కావలసినంత డబ్బు సంపాదించడమే తప్ప మరో ఆలోచన లేదు. "ప్రియంవద"గా వచ్చిన ఆ అమ్మాయికి సినిమాకి ఆ పేరు బావుండదని "ప్రియ"గా పేరు మార్చాను.

చిన్న వేషాలు వేయకూడదని చెప్పాను. పెద్ద వేషాలు వేయాలంటే పెద్ద పెద్దవాళ్ళ ప్రాపు కావాలని చెప్పి నాకు తెలిసిన డిస్ట్రిబ్యూటర్స్‌కు, ఫైనాన్సియర్స్‌కు ఆమెను పరిచయం చేశాను. పదహారేళ్ళ అందాల భరిణలాంటి అమ్మాయికి సినిమా అవకాశాల మాట ఎలా వున్నా అవసరాలకు వాడుకోడానికి కావలసినంత డబ్బు గుమ్మరించగల మహారాజులకు కొదవ లేదు మదరాసు మహానగరంలో.... కేవలం సరదాగా ఎంజాయ్ చేయడానికే ఆంధ్రానుంచి దిగే ప్రబుద్ధులుకూడా లేకపోలేదు. అలా వచ్చినవాళ్ళ సరదా తీర్చి నా అవసరాలకు సరిపడ డబ్బు సంపాదించడానికి వాళ్ళు పెద్ద నిర్మాతలనీ అవకాశాలిచ్చి అందలమెక్కిస్తారనీ "ప్రియ"ను నమ్మించాను. మొట్టమొదటిసారి "ప్రియ"కు పరిచయం చేసిన ఆ నిర్మాత కాని నిర్మాతవల్ల నరకం అనుభవించిన "ప్రియ" నన్ను నోటికొచ్చినట్లు తిట్టిపోసింది. ఇది ఈ ఫీల్డులో సర్వసాధారణంగా జరిగేదే మహాపతివ్రతగా వుంటూ "మహానటి"వి కాలేవు అందుకని నేను చెప్పినట్లు పడి వుంటే అవకాశాలు అవే నీ కాళ్ళదగ్గరకు వస్తాయి" అని బెదిరించాను. మరో దారి లేక బయటకు వెళ్ళినా ఒంటరిగా బ్రతకలేనని నాదగ్గరే వుండిపోయింది.

ఆమె శరీరాన్ని అమ్మటంపై వున్న యింట్రస్టు నాకు ఆమెకు అవకాశాలిప్పించడంపై లేదని తెలుసుకున్న "ప్రియ" ఓ రోజు యిల్లు విడిచిపెట్టి వెళ్ళిపోయింది. ప్రియద్వారా వచ్చే సంపాదన లేకపోయేసరికి నా మందు ఖర్చులకుకూడా కటకటలాడాల్సి వచ్చింది.

ఈలోపు "ప్రియ" ఏవో అవస్థలు పడి రెండు మూడు మంచి వేషాలు సంపాదించింది. దానితో అవకాశాలు ఆమెను వెదుక్కుంటూ వచ్చాయి. అప్పుడు నేను ఆమెను వెదుక్కుంటూ ఆమె యింటికి వెళ్ళాను ఏదైనా డబ్బు సహాయం చేస్తుందేమోనని.... నన్ను గేట్ దగ్గర

చూసి గూర్ఖావేశ బయటికి గెంటించింది.

అప్పట్లోనే రాజావారు ఓ చిత్రం తీస్తూ ప్రియను కథానాయికగా బుక్ చేశారు. వాళ్ళిద్దరి పరిచయం ప్రణయంగా మారి "రాజావారు" ఆమెను తన రెండో భార్యగా స్వీకరించారు.

నన్ను అవమానించిన "ప్రియ"పై నా కోపం చల్లారలేదు. అవకాశంకోసం చూస్తున్నాను. ఆమెను ఓ కంట కనిపెడుతూనే వున్నాను "ప్రియ" గర్భవతి అయిందని తెలిసింది.

వాళ్ళ పనిమనిషిద్వారా విషయాలు ఎప్పటికప్పుడు సేకరిస్తూ వుండేవాడిని. ఆ రోజు కుండపోతగా వర్షం కురుస్తోంది. నేను రూమ్‌లో కుర్చొని సిగరెట్లు తగలేస్తూ వర్షాన్ని చూస్తుండగా రోడ్డుమీద హడావుడిగా పరుగెడుతున్న ప్రియ వాళ్ళ పనిమనిషి కనిపించింది. ఆ వర్షంలోనే పరుగెత్తికెళ్ళి దాన్ని ఆపి విషయం తెలుసుకున్నాను. "ప్రియ"కు ఏడవ నెలలోనే నొప్పులు స్టార్ట్ అయ్యాయనీ సమయానికి రాజావారు కూడా వూళ్ళో లేరనీ చెప్పింది.

"ఎంతైనా కొంతకాలం నా చెల్లెలుగా నా యింట్లో వుంది. కష్ట సమయంలో ఆదుకోవడం నా ధర్మం పద నేను వస్తాను అని దానివెంట వెళ్ళాను ప్రియ యింటికి.

ప్రియ అప్పటికే స్పృహ తప్పి వుంది. టాక్సీ పిలుచుకురమ్మని వాచ్‌మెన్‌కు చెప్పి దగ్గరలో వున్న నర్సింగ్ హోమ్‌కు చేర్చాము. అక్కడ "ప్రియ"కు ఓ ఆడపిల్ల పుట్టింది. నర్సుకు కొంత డబ్బు యిచ్చి ఆ పిల్లని కుక్క ఎత్తుకుపోయినట్లు నాటకమాడమని చెప్పాను. నేను "పాప"ను తీసుకొని మా వూరు బండి ఎక్కాను. మా వూళ్ళోనే వున్న దశయ్యగారికి ఆ బిడ్డ దిక్కులేని అనాధ అని చెప్పి పెంచుకొమ్మని యిచ్చాను. ఆడపిల్లలు లేని దశయ్యగారు ఆ పాపను తమ కన్న బిడ్డగా ప్రియంగా పెంచుకున్నారు. ఆ పాపకు "ఇందుప్రియ" అని పేరు పెట్టుకొని పెంచుకోవడం మొదలుపెట్టారు. అప్పటికే వాళ్ళకు ఒక బాబు వున్నారు. ఈ పాప చేరిన వేళా విశేషమేమో....మరో నాలుగేళ్ళకు వాళ్ళకు మరో పాప పుట్టింది. అయినా ఇందుపై ప్రేమ పెంచుకున్నారే కానీ అనాధగా ఏనాడూ చూడలేదు

నేను మద్రాసునుంచి వచ్చినప్పుడల్లా దశయ్యగారింటికి వెళ్ళి ఇందును చూసి వస్తుండేవాడిని....వసుధ....ఇందు మంచి స్నేహితులయ్యారు. ఇందు దశయ్యగారి కూతురనే అందరూ అనుకున్నారు. "ఇందు"ను గురించిన రహస్యం నాకూ దశయ్యగారికి ఆయన భార్యకే తెలుసు....ఇందుకు కొద్ది కొద్దిగా నటనపట్ల యింట్రస్టు పెంచుతూ వచ్చాను. ఈలోపు "రాజా"గారు ఓ ప్రమాదంలో పోవడం పోతూ పోతూ ప్రియను "ప్రియాదేవి"గా 25లక్షల రూపాయల ఆస్థికి వారసురాల్ని చేయడం జరిగిపోయింది.

తను కన్న బిడ్డను కళ్ళారా చూసుకొనే యోగ్యతకూడా లేకపోయినందుకు కుమిలి కుమిలి ఏడ్చింది ప్రియాదేవి. ఆ తర్వాత ఆ దుఃఖాన్ని మరిచిపోడానికి పైనాన్సింగ్ బిజినెస్ స్టార్ట్ చేసింది. అదికూడా ఆమెకు కలిసి వచ్చింది. ఈ మధ్యకాలంలో ప్రియను కలవాలని నేను రెండు మూడుసార్లు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి

ఇద్దరమ్మాయిల్ని నా ఆశ్రయంనుంచి తప్పించి వాళ్ళకో చక్కటి బ్రతుకుతెరువు మార్గం చూపించింది....అంతేకి ఎన్నో విధాల సహాయం చేస్తూ "ప్రియాదేవి" పరిశ్రమలో గొప్పపేరు సంపాదించింది. నన్ను పట్టుకు చీడపురుగులా చూస్తున్న ప్రియాదేవిపై నాకక్ష రోజు రోజుకూ పెరగటం మొదలుపెట్టింది. అందుకు ఆమెపై పగ తీర్చుకోడానికి ఆమె కూతుర్నే ఆయుధంగా ఉపయోగించాలనుకున్నాను" ఆయాసంతో రొప్పుతున్న నారాయణరావుకు ప్రక్కనే వున్న గ్లూకోస్ వాటర్ అందించాడు మనోహర్.

"తర్వాత మాట్లాడుదురుగానీ కొంచెంసేపు రెస్టు తీసుకోండి"

"లేదు మనోహర్! నాకుతెలుసు టైమ్ ఎక్కువలేదు నన్ను పూర్తిగా చెప్పనివ్వండి"

"ఆ ఉద్దేశ్యంతోనే "ఇందుప్రియ" ను ఆర్టిస్టుగా మార్చడానికి తగిన ఏర్పాట్లు చేశాను. ఆమెకు విపరీతమైన మోజు పుట్టించాను సినిమా జీవితంపై. ఆ కారణంగా ఎవరుచెప్పినా వినని ఇందు మద్రాసు చేరింది అన్న మురళితోపాటు....గొప్ప ఆర్టిస్టును చేశాను. ఆమెద్వారా ఇంకా ఎంతో డబ్బు సంపాదించాలనుకున్నాను. చివరికి ఆమెను సర్వనాశనంచేసి "ప్రియాదేవి" కి దూతావా నాపగ తీర్చుకున్నాను నీకూతురే ఈ "ఇందుప్రియ" అని చెప్పాలనుకున్నాను. కానీ నా ప్రమేయం లేకుండా ప్రియాదేవితో పరిచయం పెంచుకున్న ఇందు వసుధ ఆమెకు సన్నిహితం అయ్యారు. శ్రేయోభిలాషిగా మంచి, సలహాలివ్వడం మొదలుపెట్టి కాశ్మీర్‌లో నా ప్రయత్నానికి అడ్డుతగిలింది. గౌతమ్ ఇందు రూమ్‌కు వెళ్ళడం నాకు తెలిసినా అలవాటుపడాలి. అప్పుడేకదా నామాట పూర్తిగా వింటుందని వూరుకున్నాను. కానీ ప్రాణాపాయ పరిస్థితిలో ఇందును కాపాడి ఆమెకు మరింత ఆత్మీయురాలైంది ప్రియాదేవి. నేను ఫోన్‌చేసి ప్రియాదేవిని రెండు మూడుసార్లు హెచ్చరించాను నువ్వు కాపాడాలని చూసిన ఇందును భ్రష్టురాలినిచేసి తీరతాను అన్నాను. నీ ఆటలు సాగనివ్వను ఆమెను ఎలా కాపాడాలో నాకు తెలును అని ఛాలెంజ్ చేసింది.

అప్పుడే సింగపూర్ పిక్చర్ ఆఫర్ వచ్చింది. అది ఒక మహా దావకాశంగా నాకనిపించింది. ఇందుకు ఫారెన్ పిక్చర్ ఛాన్సు గురించి చెప్పగానే ఎగిరి గంతులేసింది. ఇంతలో "కృష్ణ" దాపురించాడు. అతన్ని ఇందు పెళ్ళిచేసుకోబోతున్నట్లు వసుధ చెప్పగానే షాకితిన్నాను. ఎలాగైనా సింగపూర్ పిక్చర్‌కు ఇందును ఒప్పించాలనుకున్నాను.

కృష్ణను చూడగానే సింగపూర్ పిక్చర్ క్యాన్సిల్ చేసుకొనేలా కనిపించిన ఇందు దగ్గరకి ఓరోజు వెళ్ళి ఎవ్వరూ చూడకుండా ఆమెకాళ్ళు పట్టుకున్నాను "తల్లీ! పిండా అప్పుల్లో మునిగివున్నాను నువ్వేనన్ను కాపాడాలి. నీ అంకుల్ మీద ఏమాత్రం దయా, సానుభూతి మిగిలివున్నా నువ్వు ఈ సింగపూర్ పిక్చర్ ఆఫర్ మాత్రం వదులుకోకు. ఆ తర్వాత కృష్ణను కావాలంటే పెళ్ళిచేసుకొని సెటిలైపో నాకభ్యంతరంలేదు అని ప్రాధేయపడ్డాను. నామాట కాదనలేని ఇందు కేవలం నాకు సహాయం చేయాలని అంగీకరించింది.

అది ప్రియాదేవిపై నా తొలి విజయంగా భావించాను.

కానీ ఇక్కడికి వచ్చిన తర్వాత అనుక్షణం ఇందును వెన్నంటి వుంటూ ఆమెను నీడలా అనుసరిస్తున్న నిన్ను చూస్తే అనుమానమొచ్చింది. అందుకే మీద్వారా ఇందును నాశనం చేయాలని ప్రయత్నించాను. నాకు వార్నింగ్ ఇచ్చి నన్ను షూటింగ్ దరిదాపుల్లోకి రాకుండా చేయడంతో నా అనుమానం బలపడింది. నువ్వు ప్రియాదేవి మనిషివి అయ్యుంటావని. అందుకే ఆఖరి ప్రయత్నంగా నేనే ఇందును చెరచాలనుకున్నాను. అనుకోకుండా ఆమె స్విమ్మింగ్‌పూల్‌లో పడిపోయింది. ఆ వెంటనే నువ్వు నీళ్ళల్లో దూకడం చూసి....యింకా అక్కడ వుంటే ప్రమాదమని సూట్‌కేస్ తీసుకొని రోడ్డుకడ్డంగా పరుగెత్తాను. స్పీడుగా వస్తున్న కారు క్రిందపడ్డాను. నా పాపాలకు తగిన శిక్ష....నాకు యిక్కడే లభించింది....ఇందు ఎలా వుంది బాబూ? నన్ను క్షమించమన్నానని చెప్పు.

"ఫర్వాలేదు బాగానే వుంది." మీరు నిశ్చింతగా వుండండి. మీకు ఆపరేషన్‌కు ఏర్పాటు చేయిస్తాను....మీరు వూహించింది కరక్టే....నేను ప్రియాదేవి మనిషినే... కాశ్మీర్‌లో సమయానికి దేవల్‌లా వచ్చి ఇందును రక్షించింది కూడా నేనే....వసుధ ప్రియాదేవికి వెంటనే బయలుదేరి రమ్మని కేబుల్ యిచ్చి వస్తాను. మీరింకేమీ ఆలోచించకండి" అంటూ బయటకు నడిచిన మనోహర్ డాక్టర్ సాగర్‌తో ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేయించమని చెప్పి హోటల్‌కెళ్ళాడు.

ముందుగా ప్రియాదేవికి కేబుల్ ఇచ్చాడు. మళ్ళీ అది ఆలస్యమవుతుందని ఎస్. టి. డి ఫోన్ చేశాడు. సమయానికి ప్రియాదేవి ఇంట్లోనే వుంది. "వసుధను తీసుకొని వెంటనే బయలుదేరండి ఆంటీ మిగతా వివరాలు ఇక్కడికి వచ్చిన తర్వాత మాట్లాడుకుందాం ...నారాయణరావుగారికి సీరియస్‌గా వుంది. వసుధకు ఈ విషయం చెప్పవద్దు వెంటనే ఏ ఫ్లయిట్ ఎవైలబుల్‌గా వుంటే ఆ ఫ్లయిట్‌లో వచ్చేయండి" అని ఫోన్ పెట్టేశాడు. మరో మాటకు అవకాశం ఇవ్వకుండా.

మనోహర్‌కు తల దిమ్మెగా వుంది. ఒకదాని వెంట ఒకటిగా జరిగిపోతున్న సంఘటనలు మనోహర్ మస్తిష్కాన్ని తినేస్తున్నాయి. ఇందుప్రియ ప్రియాదేవి కూమార్తె అన్న విషయం తెలిసి ఎంత ఆనందంగా వుందో....తను ఇందుకు చికిత్సపేరుతో చేసిన అవని.... అంత కలవరపెడుతోంది....ఇందు నన్ను క్షమించగలదా? ఆమె హృదయ విదారకంగా ఏడుస్తుంటే చూడలేక స్లీపింగ్ పిల్ బేరర్‌కిచ్చి పంపించాడు. కొన్ని గంటలవరకూ ఆమె హాయిగా నిద్రపోతుంది" అనుకుంటుండగానే పాపారావు వచ్చాడు

"సార్! ఏవిటీ రోజు షూటింగ్ క్యాన్సిల్ చేయమని చెప్పారట కారణమేవిటి?"

"నారాయణరావుగారికి యాక్సిడెంట్ అయింది. ఆ కారణంగా ఇందు అప్‌సెట్ అయింది. అందుకనే షూటింగ్ క్యాన్సిల్ చేయమని చెప్పాను."

"అయ్యో! యాక్సిడెంటా! ఎప్పుడు సార్! నేననుకుంటూనే వున్నాను. ఈ ముసలోడు ఫుల్‌గా తాగేసి ఎప్పుడో ఏ కారుకిందో పడతాడని అనుకున్నంతా అయిందన్నమాట! ఏ హాస్పిటల్‌లో చేర్పించారు సార్!" అని అడుగుతున్న పాపారావుకు వివరాలు చెప్పి, దిలీప్‌నూ, రాబర్టునూ, తీసుకొని హాస్పిటల్‌కు వెళ్ళమని చెప్పి పంపించాడు.

నెమ్మదిగా లేచి ఇందు రూమ్‌కు వెళ్ళాడు. ప్రశాంతంగా నిద్ర పోతున్న ఇందుముంగురులు సవరిస్తూ కూర్చున్నాడు. కొంతసేపటికి అలసటగా కళ్ళుమూసుకున్న మనోహర్‌కు గాఢంగా నిద్రపట్టింది.

హఠాత్తుగా మెలకువ వచ్చింది మనోహర్‌కు కళ్ళుతెరిచి చూస్తే బెడ్‌మీద ఇందు కనిపించలేదు. ఖంగారుగా చుట్టూ చూశాడు.

బాత్‌రూమ్‌లో నీళ్ళచప్పుడవుతోంది. బహుశా బాత్‌రూమ్‌లో వుండి వుంటుందని నిశ్చింతగా నిట్టూర్చాడు. మరో పదినిమిషాలు చూశాడు మనోహర్‌కు అనుమానం వచ్చింది. బాత్‌రూమ్ దగ్గరకు వెళ్ళి తలుపు నెట్టి చూశాడు. దగ్గరగా వేసివున్న తలుపు తెరుచుకుంది. గడిలో సైపు వదలివుంది అక్కడ ఎవ్వరూ లేరు.

మనోహర్ గుండెలుఝల్లుమంది, కొంపదీసి ఇందు ఏ అఘాయిత్యాని కైనా పాల్పడలేదు కదా! ఆ ఆలోచనరావడమే తడవుగా బాణంలా దూసు కొని బయటికి వచ్చాడు. అక్కడ బాల్కనీలో జుట్టు విరబోసుకొని రెండు చేతులపై నుంచి కన్నీరు కాల్వలు కడుతుంటే మూర్తీభవించిన శోక దేవతలా ఇందు కనిపించడంతో ప్రాణం లేచి వచ్చింది.

"ఇందూ! చలిలో కూర్చున్నావేం పదలోపలికి" అనగానే మౌనంగా మనోహర్‌ను అనుసరించింది. మనోహర్‌పై కోపంలేదు....అతని వైపునుంచి చూస్తే అతను చేసింది తప్పుకాదు... కానీ....తనకు....తనకు జీవితమే అంధకారమైపోయింది. మనోహర్ నిర్మాత నష్టాన్ని గురించి జ్ఞాపకం చేయకపోతే ఈపాటికి ఈ లోకాన్నే విడిచిపెట్టి వుండేది ఇందు. చావబోయేముందు మరో వ్యక్తికి అంతటి నష్టం కలిగించడమెందుకనే ఆత్మహత్యా ప్రయత్నాన్ని వాయిదా వేసుకుంది ఇందు. అందుకే సహృదయుడైన మనోహర్ మాట మన్నించాలనుకుంది.

మనోహర్ మాటిగా ఇందు ముఖంలోకి చూడలేకపోతున్నాడు లోపలికొచ్చిన ఇందు సోఫాలో కూర్చోగానే తనూ ఎదురు సోఫాలో కూర్చుంటూ

"నారాయణరావుగారు" అంటూ ఏదో చెప్పబోయేసరికి.

"ప్లీజ్! ఆ సీదుడిపేరు నాదగ్గర ఎత్తకండి అతను నా వసుధకు తండ్రి కాకుండా వుండివుంటే ఈ క్షణంలోనే అతన్ని హత్యచేసి వుండేదాన్ని"

నీకాశ్రమ అక్కర్లేదు ఇందూ. మరికొన్ని గంటల్లో అతను మృత్యువును ఆశ్రయించక తప్పదు. నాబాధల్లా ఒక్కటే ఆఖరి క్షణాల్లో పశ్చాత్తాపంతో బాధపడుతున్న అతన్ని వసుధకోసం క్షమించగలిగితే తృప్తిగా మరణిస్తాడు. ఆపరేషన్‌కు చాలా ఖర్చు అవుతుందనీ ఆపరేషన్ చేసినా ఫిఫ్టీ ఫిఫ్టీఛాన్సెస్ మాత్రమే వుంటాయని అన్నారు డాక్టర్ సాగర్. ఖర్చుకోసం వెనుకాడితే నిండుప్రాణాన్ని చూస్తూచూస్తూ పోనీయలేముగా.... మరో సంతోషకరమైన విషయం తెలిసింది ఇందూ....

"ఏవిటది" నిర్లిప్తంగా ధ్వనించింది ఇందు స్వరం ఆమెను ఏవార్తా చలింపజేసేటట్లుగా కనిపించలేదు. అందుకే ప్రియాదేవి వచ్చేంత వరకూ ఆమె జన్మరహస్యాన్ని రహస్యంగానే వుంచదలిచాడు మనోహర్ అందుకే ఆమాట మార్చి.

"పొద్దుటే వసుధ, ప్రియాదేవీ వస్తున్నారట" కేబుల్ వచ్చింది అన్నాడు.

"మీరు రమ్మని చెప్పారా?"

"అవును ఫోన్ చేశాను. నారాయణరావుగారి పరిస్థితి గురించి చెప్పాను."

"ఓ. కే....పాపారావుగారిని రేపటినుంచీ షూటింగ్ ఎరేంజ్ చేసుకోమని చెప్పండి వీలైతే నాకు వేరే హోటల్‌లో రూమ్‌చూసి పెట్టండి."

"అదేవిటి ఇందూ! వాళ్ళు వస్తుంటే మువ్వు వేరే హోటల్‌కు పారిపోవడమేమిటి?"

"దయచేసి నన్నేమీ ప్రశ్నించవద్దు. నాకు మీరు ఆఖరిసారిగా చేయగల సహాయం ఇదే....నేను వాళ్ళను ఫేస్ చేయలేను" అంటున్న ఇందు కళ్ళవెంట జల జలా కురుస్తున్న కన్నీటిని చూసిన మనోహర్ హృదయం ద్రవించింది. ఆమెను అలాగే అక్కున చేర్చుకొని ఓదార్చాలని వున్నా బలవంతంగా ఆ కోరికను అణచుకున్నాడు."

సరే ఇందూ నీయిష్టప్రకారమే చేస్తాను. రేపు షూటింగ్ విషయం కొంచెం ఆలోచించాలి నారాయణరావుగారి పరిస్థితినిబట్టి....

"ఎవరి పరిస్థితి ఎలావున్నా నాకు టైమ్‌లేదు. నేను సాధ్యమైనంత త్వరగా వెళ్ళిపోవాలి....

"ఎక్కడికి?"

పిచ్చిదానిలా చూసిన ఇందు నెమ్మదిగా.

"ఇండియాకు నా కృష్ణ దగ్గరికి. అతని సన్నిధిలో ప్రశాంతంగా నిశ్చింతగా కన్ను మూస్తాను."

ఏదో చెప్పాలని ఆవేశంగా లేచి ఇందును సమీపించబోయిన మనోహర్

"ప్లీజ్ నన్ను కొంచెం ఒంటరిగా వుండనివ్వండి" అంటూ అర చేతుల్లో ముఖం దాచుకొని రోదిస్తున్న ఇందువైపు బాధగా చూస్తూ బయ టకు నడిచాడు మనోహర్. — ఇంకావుంది.

---

# నేనూ కవినే..

(తెలుగు కళా సమితి కవి సమ్మేళనం అంటే
శ్రీ సి. నారాయణరెడ్డి గారిని కలుసుకోవడం కదూ
అనడిగాను. కాదు, మీరు, మరికొందరు మీ
కవిత్వాన్ని చదవాలన్నారు. అప్పుడు వచ్చిన ఆలోచన
లని వ్రాస్తున్నాను ఈక్రింద.)

ఏమి వ్రాయాలా, ఏమి చదవాలా అని
పరిష్కరించవలసి వచ్చింది ఒక సమస్యని
పదికోట్ల ఆంధ్రులకు మ కవి మన అతిథి
పది మంది అమెరికా ఆంధ్రులు చదివే కవిత్వం నాది
ఆశుకవిత్వం చెప్పే కవులున్నారు ఆంధ్రాలో
ఆరు గంటలలో ఆరు వాక్యాలు వ్రాయగలను నా రచనలలో
పద్యాలు వ్రాయాలంటే ఛందస్సు గుర్తులేదు
పాటలు రచియిద్దామంటే రాగాలు రాలేదు
తెలియని తెలుగు పదాలెన్నో ఉన్నాయి
తెల్లవాళ్ళ అనువాదాలే వాటికి మిగిలాయి
కొండలు లేవు, కోనలు లేవు
దరిలో కోయిలలు, కోవెలలూ లేవు
కారులు, బజారులు
ఇళ్ళు, ఇబ్బందులు నారచనలకు విషయాలు
అయినా ఇంతో, అంతో వ్రాయగలిగిన నేను
అమెరికాలో గొప్ప కవిని కానూ!!!!!!

\- భావరాజు పరబ్రహ్మమూర్తి

PARSIPPANY, NJ

---

స్వర్గం గురించి చెప్పడానికి నాలుకలెన్నో వున్నాయి! చూడడానికి నేత్రాలెన్నో వున్నాయి. కాని దానిని పొందే అర్హత కొద్ది హృదయాలకు మాత్రమే!

—జోసఫ్ హాల్

ఆధునికతను గమనించలేని సంస్కారం అసంపూర్ణ సంస్కారం.

—పండిట్ నెహ్రూ



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

న్యూజెర్సీ కథల పోటీలో 150 రూపాయిలు బహుమతిగా అందుకున్న

# మా ఆవకాయ కత్తిపీట కథ



వి.జి. కృష్ణమూర్తి

ఆవకాయ రోజులొచ్చాయంటే చాలు హడావిడి అంతాఇంతా కాదు. మంచి మిరపకాయలు ఎంచుకోడం; నమ్మకమైన ఆవాలు పిండి పట్టించుకోడం, మామిడికాయలు కొనేలోగా ఇది కసరెక్కకుండా కాపాడుకోడం అంతా ఓ పెద్ద తతంగం.

అన్నట్టు మామిడికాయలు కొనడం అంటే మాటలా?! కాయ పులుపుండాలి, తగు మాత్రం పీచుండాలి. పలకమారకూడదు. సొన వాసన రాకూడదు. అంత పెద్దవీ కాకూడదు, మరీ చిన్నవీ కాకూడదు.

ఆవకాయకు మామిడి కాయల ఎన్నిక పెద్ద సమస్య. ఇవి సరైనవి దొరికే దాకా మార్కెటు చుట్టూ తిరుగుతూండాలి. పోనీ వెళ్ళినవాళ్ళం ఏదో రకం కాయ కొందామంటే మన సొప్పదు. రేపన్నా ఇంత కన్నా మరింత మంచివి రాకపోతాయా అని ఆశ. అలా తిరిగి తిరిగి విసుగొచ్చి ఓ రోజు ఏవో రకం కాయలు కొని తీసుకొస్తే అంతా తలో మాటా అంటారు. ఒకళ్ళు పులుపు తక్కువంటే, మరొకళ్ళు కొబ్బరి ముక్కల్లా జవజవలాడే ఈ కాయ వూరగాయ ఎన్నాళ్ళు నిలవ వుంటుందని మూతి అష్టవంకర్లు తిప్పుతారు. ఇవన్నీ సహించి ఎలాగోలా ఈ ఏటికి ఐపోయింది అనిపిద్దాం అంటే ఎదురింటి వాళ్ళు "ఆవకాయ కత్తిపీట రిపేరుకు పోయిందిలేద" నేస్తారు. మా వాడకట్టు కంతా వాళ్ళ ఇంట్లోనే వుందీ అవకాయ కత్తిపీట. మామిడికాయ ముక్క బజార్లో కొట్టించుకోవచ్చుగానీ ఆవకాయ కత్తిపీట మీద వచ్చినంత పొందిగ్గా రావు ముక్కలు.

మనకీ ఓ ఆవకాయ కత్తిపీట ఉండడం ఎందుకైనా మంచిదని కొలుములన్నీ తిరిగినా మా వల్ల కాదంటే మా వల్ల కాదన్నారు. ఓయబ్బా ఈ కత్తిపీట చెయ్యడం బ్రహ్మ విద్యా ఏమన్నానా అంటే, అవును మరి అందరూ చెయ్యలేరీ కత్తిపీటని. ఆ చివర, ఆధారం మధ్యలో బరువూ, ఈ చివర శక్తీ వున్న తులాదండం లాంటిది. ఆధారాన్ని కొయ్యపీటకు బిగించి మంచిగా ముక్కలు కొట్టుకోవచ్చు. కత్తి ఒదుపుగా పదుతుంది బాగా చేసినట్టైతే. లేకుంటే ముక్క సరిగా రాదు. చేతులూ,వేళ్ళూ ఎగిరిపోయే ప్రమాదం కూడా వుంటుంది. లేద ఓసిగ్గా తిరగ్గా తిరగ్గా ఆఖరికి ఒక కొలిమిలో "ఓస్ ఇదనగా ఎంత పని! నేను చేసిస్తా"నన్నాడు. అన్నట్టుగానే పాపం చాలా బాగా చేసిచ్చాడు. పేట పేటంతకీ మంచిపేరు తెచ్చుకుంది మా ఆవకాయ కత్తిపీట. సీజనొచ్చిందంటే మా ఇంట్లో కన్నా అది బైట వుండడమే ఎక్కువైంది. సమయానికి దొరుకుతుందో లేదోనని మామిడికాయలు తెచ్చుకోకుండానే ఓ వారం పది రోజులు ముందుగా అడిగి పట్టుకెళ్ళే వాళ్ళొకళ్ళైతే, పట్టుకెళ్ళినవాళ్ళు పనైపోగానే తిరిగి ఇవ్వకుండా స్నేహితులకీ, బంధువులకీ, అడిగినవాళ్ళకీ, అడగనివాళ్ళకీ అటునుంచటే సప్లై చేసి వాళ్ళ బుద్ధిపుట్టినప్పుడు తిరిగి ఇచ్చేవారు మరి కొందరు. పోనీ ఈ లోగా మనం పోయి అడిగి తెచ్చుకుందామా అంటే వాళ్ళింట్లో వుంటే గదా. ఎవరింట్లో వున్నదీ ఒక్కొక్కప్పుడు వాళ్ళకే తెలీదు. ఇంతకీ ఈ కత్తిపేట చూశాక అంత వరకూ బజార్లో ముక్కలు కొట్టించుకునేవాళ్ళు కూడా మానేసి దీనినే వుపయోగించుకోవడం మొదలు పెట్టారు.

ఇదిలా వుండగా ఒక మారేమైందంటే ఒకావిడ వాళ్ళ వాళ్ళున్నారని మా ఆవకాయ కత్తిపీటని మరో వూరు పంపించేసింది తన పని అవంగానే. ఎన్ని మాట్లు అడిగినా ఇంకా తిరిగి రాలేదనే చెబుతూ వుండేది. ఈ కత్తిపీట ఎప్పుడొస్తుందో నమ్మకంలేక మేము మామిడికాయలు కూడా కొనుక్కోకుండా మథనపడ్తుంటే-దీని కోసం తిరిగి పోయేవారు మేమేదో దాన్ని దాచేసి అలా వూరెళ్ళిందంటున్నామని అనోహ పడినట్లు నిగూఢంగా చూస్తూ పోయేవారు. పోనీ ఎవరినన్నా ఆ వూరునంపి తెప్పిద్దామా అంటే ఆ ఛార్జీలకు రెండు కత్తిపీటలొస్తాయి కానీ అంత తొందర్లో అంత బాగా చేసిచ్చేవాడెవడు?

"ఏమండీ ఇలా చేసా రని"అడిగితే "నాకేం తెలుసు! రేపే తెచ్చిస్తామంటే పట్టుకెళ్ళమన్నాను కత్తిపీటను చూసి ఓహ్ ముచ్చటపడి పోతుంటేను. ఇలా చేస్తారని నేను మాత్రం కలగన్నానా?" అంటుంది. అంతేగాని పరాయి వాళ్ళ వనిముట్టు మరోళ్ళకి ధారాదత్తం చేసానే అన్న బాధ ఇసుమంతైనా లేదు ఆమె ముఖంలో. ఆ సీజనుకిక వాళ్ళ అవసరం ముందే తీరిపోయింది కనుక ఆమెకి బాధే లేదు. తెల్లారి లేస్తే ముఖ ముఖాలు చూసుకోవలసిన వాళ్ళం చిన్న వనిముట్టు కోసం తగాదాలు పడ్డం ఏం బాగుంటుంది! సరే ఈమాటుకిలా గోలా సర్దుకుందాంలే అని తిరిగి వస్తుంటే ఎదురైంది మా కత్తిపీట. ప్రాణం లేచొచ్చినంత పనైంది. కత్తిపీట తెచ్చే ఆసామిని అది మాదే ఇవ్వండంటే ఏమంటాడోనని అతని వెనకేనే వెళ్ళి తొందర తొందరగా తలుపు తట్టాను. తలుపు తీసిన ఆ యింటావిడ కత్తిపీటనీ దాన్ని మోసుకొచ్చిన ఆసామిని చూసి బిత్తరపోయింది. ఆఖరికి "ఈ కత్తిపీట మీకెవరిచ్చారు?" అంది ఆయన్ని చూసి.

"మీ ఆయనే ఇచ్చారు మీరింట్లో లేనప్పుడు" అని ఆయన సమాధానం. "హయ్యో రాత! ఇంకా ఇది మా వాళ్ళ వూళ్ళోనే వుందనుకుంటున్నానే. పాపం వీళ్ళని తెగ తిప్పుకున్నాను ఇంటి చుట్టూతా" అని కొంచెం పశ్చాత్తాపం ప్రదర్శించింది ముఖంలో. ఇంతలో లోపల్నుంచి వాళ్ళాయన వచ్చి సంగతి తెలుసుకుని "మీ వాళ్ళు ఈ కత్తిపీటని మర్నాడే తెచ్చి యిచ్చారు. నువ్వు లేనప్పుడు వాళ్ళొచ్చి అడిగితే నేనే ఇచ్చాను. ఆ మాటే మర్చి పోయాను సుమా" అని తెగ ఆశ్చర్యపోవటం మొదలెట్టాడు. 'మరి వాళ్ళు తెచ్చి ఇచ్చిన మర్నాడే పట్టుకెళ్ళిన వాళ్ళు ఇన్నాళ్ళ దాకా తిరిగి తెచ్చి ఇచ్చారు కాదేం' అని అడక్కుండానే కత్తిపీట తెచ్చి నాయన "మా యింట్లో కాయలు కొట్టడం చూసి ఒకళ్ళూ వాళ్ళింట్లోంచి మరొకళ్ళు ఇలా మా వద్దకి వచ్చినప్పట్నుంచీ తిరుగుతూనే వుందండీ... ఇక బావుండదని ఇవాళ తీసుకు వచ్చాను" అన్నాడు లోకాలనుద్ధరించే వాడిలా పోజు పెట్టి. కత్తిపీట మాదని తెలుసుకున్నాడు కనుక నా చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు.

అమ్మయ్య సమయానికి ఆదుకున్నావు కదా అని కత్తిపీటని పొదివి పట్టుకుని ఆనంద బాష్పాలు రాల్చుకుంటూ ఇల్లు చేర్చాను. కత్తిపీటను చూసి ఇల్లు ఇల్లంతా తెగ సంబరపడిపోయారు ఆవకాయ కంచంలో పడిపోయినంత ఆనందంతో.

●

సుబ్బారావు వేళకి ఆఫీసుకు రాడు. వచ్చినా ఏదో వంకపెట్టి మధ్యలో బైటకు పోయి వస్తూ వుంటాడు. ఆఫీసులో వున్నప్పుడు కూడా వాళ్ళతో, వీళ్ళతో పిచ్చాపాటీ కబుర్లు చెప్పి కాలక్షేపం చేస్తూంటాడు. అతడి కారణంగా ఆఫీసులో క్రమశిక్షణ తగ్గిపోయిందని బాస్ భీమశంకరం అభిప్రాయం.




భీమశంకరం మొదటిసారి సుబ్బారావుని తన గది లోకి పిలిచి మందలించినప్పుడు అతడు మందహాసం చేసి, "అయ్యా! వేళకు వచ్చి వేళకు పోవడానికి నే కాయకష్టం చేసే కూలీని కాను. బుర్రతో పని చేస్తున్నాను. ఆఫీసు కోసం ఆఫీసు సమయంలోనే పని చేయాలని నా బుర్ర అనుకోదు. నిజం చెప్పాలంటే ఆఫీసు ఎనిమిది గంటలయితే దాని కోసం నా బుర్ర పన్నెండు గంటలు పని చేస్తోంది" అన్నాడు.

"అందుకు సాక్ష్యం!" అన్నాడు.

"ఆఫీసులో నేను కాలక్షేపం కబుర్లు చెప్పడమే!" అన్నాడు సుబ్బారావు నెమ్మదిగా.

భీమశంకరం తెల్లబోయాడు. ఏ నేరాన్ని తను సుబ్బారావు ముందు ప్రస్తావించాలనుకుంటున్నాడో ఆ నేరాన్నతడు సాక్ష్యంగా ఉపయోగిస్తున్నాడు.

"రెండింటికీ సంబంధమేమిటి?" అన్నాడాయన.

"సంబంధముంది. నా బుర్ర రోజుకు పన్నెండు గంటలు ఆఫీసు గురించి పని చేయడంవల్ల నేను త్వరగా ఆఫీసు పనులన్నీ ముగించగల్గుతున్నాను. బోలెడు ఖాళీ వుంటోంది. ఆ ఖాళీని కాలక్షేపం కబుర్లకు ఉపయోగించుకోగల్గుతున్నాను".

ఏమనాలో తెలియక, "పోనీ నువ్వు పన్నెండు గంటల పాటు రోజూ ఆఫీసు కోసం నీ బుర్రను ఉపయోగిస్తున్నావనే అనుకుందాం. అందువల్ల నీకు బోలెడు ఖాళీ ఏర్పడిందనే అనుకుందాం. అయితే, ఆఫీసులో అందరూ నీవంటివాళ్ళే కాదు. నీవల్ల వాళ్ళంతా కబుర్లలో దిగుతున్నారు. వాళ్ళ పని చెడి పోతోంది. కాదంటావా?" అన్నాడాయన.

"ఒకళ్ళ పని చెడగొట్టడం నాకిష్టముండదు సార్! అందుకే నేను ఆఫీసులోంచి బైటకు పోయి వస్తూంటాను" అన్నాడు సుబ్బారావు.

సుబ్బారావు తాను చేసే తప్పుల్నే సంజాయిషీగా ఉపయోగించుకోవడం భీమశంకరానికి బొత్తిగా నచ్చలేదు. కానీ ఏం చేస్తాడు? సుబ్బారావు యూనియన్ లీడర్సులో ఒకడు. క్రమశిక్షణ తప్పే అవకాశం కోసమే ఎవరైనా అటు రాజకీయాలలో కానీ, ఇటు ట్రేడ్ యూనియన్సులో కానీ నాయకులు కావాలనుకుంటారని ఎవరికి తెలియదు!

చాలామంది యూనియన్ నాయకుల కంటె సుబ్బారావు చాలా నయం. అతడు తన పనిలో బాకీ వుండదు. ఇచ్చిన పని సమర్థంగా చేస్తాడు. అంతే కాదు, అతడిలో పనిచేయ్యాలన్న ఉత్సాహం కూడా వుంది.

ఏది ఏమైనా ఆఫీసన్నాక ఎంతో కొంత క్రమశిక్షణ వుండాలి. సుబ్బారావు కారణంగా అది లేకుండా పోయింది.

భీమశంకరం బాగా ఆలోచించి ఆలోచించి ఏమీ తోచక హెడ్డాఫీసును సంప్రతించాడు. హెడ్డాఫీసులో కృష్ణమూర్తి అనే ఉద్దండ పిండం వున్నాడు. ఆయన వెంటనే భీమశంకరం ఆఫీసుకు తరలివచ్చి యూనియన్ లీడర్సుతో మీటింగు పెట్టి సమస్యను చర్చించాడు.

"మనకు క్రమశిక్షణ ఒక్కటే ముఖ్యం కాదు. పని ఎలాగవుతున్నదీ అన్నది కూడా చూడాలి. క్రమశిక్షణ వుండి కూడా పని జరక్కపోతే లాభమేమిటి?" అన్నాడు సుబ్బారావు.

"నీ ఉద్దేశమేమిటో చెప్పు" అన్నాడు కృష్ణమూర్తి.

"మన ఆఫీసుకి వందమంది చాలు. నూట యాభై మంది వున్నారు. కొందరు పెద్దల్ని తృప్తి పరచడానికి స్టాఫ్ సంఖ్య పెంచారు తప్ప పనిని బట్టి కాదు. అది నంబర్ వన్. నెంబర్ టూ ఏమిటంటే పని పంపకం. స్టాఫ్‌లో కొంతమందికి సరైన పనే లేదు. వాళ్ళు రికమండేషన్ అభ్యర్థులు. కొంతమందికి పని మరీ ఎక్కువ. వాళ్ళకి నోరు లేదు. చాలామందికి వారి వారి సమర్థతను బట్టి, అర్హతలను బట్టి కాక యాజమాన్యం అనుకూలతనుబట్టి పని ఇవ్వబడుతోంది. కూడికలు తప్పు చేసేవాడికి అకౌంట్సు అప్పగిస్తే ఎలా వుంటుంది? ఇక్కడ పని డిస్ట్రిబ్యూషన్ అలాగే వుంటోంది. నేను యాజమాన్యానికి అనుకూలుణ్ణి కాదు. అందువల్ల నా కెపాసిటీలో నాలుగో వంతు పని మాత్రమే నాకివ్వబడింది. అలాగే రామారావు అవినీతిని ఆమోదించడు. అందుకని కంట్రాక్టర్సుతో డీల్ చేయడంలో సిద్ధహస్తుడైనప్పటికీ ఆ సీటు అతడికివ్వక ప్రభుత్వానికి నష్టం కలిగినా కొందరు వ్యక్తులకు లాభం చేకూర్చగల మరో వ్యక్తికివ్వబడింది. ఈ విషయాలన్నీ మా యూనియన్ హెడ్డాఫీసుకి ఎప్పటికప్పుడు తెలియబర్చుకుంటూనే వున్నాం......" అన్నాడు సుబ్బారావు.

"గవర్నమెంటు ఆఫీసుల్లో ఇలాంటివి తప్పవు. యాజమాన్యం, యూనియన్ సామరస్యంతో, అవగాహనతో పనిచేసి క్రమశిక్షణ కాపాడాలి. మన ఆఫీసులో బొత్తిగా క్రమశిక్షణ లేదు. ఇందుకేదైనా ఉపాయం చెప్పండి" అన్నాడు కృష్ణమూర్తి.

"ఒక్కటే ఉపాయం. అందరికీ తగినంత పని ఇవ్వడం. పని కోసం కాక పలుకుబడి వున్న పెద్ద మనుషుల కోసం ఉద్యోగాల్ని సృష్టిస్తే తప్పు లేదు. కానీ ఉద్యోగం సృష్టించేక దానితోపాటు పనినీ సృష్టించాలి. ఉద్యోగులకు వారివారి సమర్థతలను బట్టి ప్రతి ఒక్కరికీ తగినంత పని ఇవ్వాలి. కొందరికి ఎక్కువ, కొందరికి తక్కువ వుండకూడదు. అప్పుడు క్రమశిక్షణ దానంతటదే వస్తుంది" అన్నాడు సుబ్బారావు.

"ఇప్పుడాఫీసులో అందరికీ తగిన పని లేదంటావు. అందుకు సాక్ష్యం?" అన్నాడు కృష్ణమూర్తి.

"ఒక్కటే సాక్ష్యం! మాలో ఎవ్వరిమీదా ఇచ్చిన పని సక్రమంగా చేయలేదన్న ఆరోపణ లేదు. క్రమశిక్షణ పాటించడం లేదన్న దొక్కటే ఆరోపణ! ఏ ప్రభుత్వ కార్యాలయం పని గురించి కాక క్రమశిక్షణ గురించి ఉద్యోగులను తప్పు పడుతుందో ఆ కార్యాలయం వల్ల ప్రభుత్వానికి ప్రయోజనం వుండదు" అన్నాడు సుబ్బారావు.

"నీవు తెలివైనవాడివి. అందువల్ల నీ తప్పును కప్పి పుచ్చుకుంటున్నావు. ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా క్రమశిక్షణ అతి ముఖ్యమైనది. ఈ ఆఫీసులో క్రమశిక్షణ బొత్తిగా లేదని రుజువయింది కాబట్టి ఇక్కడ యూరోపియన్ స్టైల్ ప్రవేశపెడుతున్నాం........." అన్నాడు కృష్ణమూర్తి.

"యూరోపియన్ స్టైల్ అంటే?" అన్నాడు సుబ్బా రావు.

"ఏ విషయమూ మాటలలో కాక వ్రాతపూర్వకంగా వుంటుంది. ఆఫీసుకు రాగానే కార్డ్ పంచ్ చేయాలి. ఎవరే టైముకు వచ్చిందీ కార్డు మీద వుంటుంది. బయటకు వెడితే కార్డు పంచ్ చేసి వెళ్ళాలి. ఆ విధంగా ఎవరెంత సేపు బయటకు వెళ్ళి వున్నదీ రికార్డవుతుంది. ఆఫీసులో వున్నంత సేపూ పని వున్నా లేకపోయినా ఎవరి సీట్లకు వాళ్ళు కట్టుబడాలి. ఒకసారి సీటుకు కట్టుబడి వుండడం అలవాటైతే పని దానంతటదే పుట్టుకు వస్తుంది" అన్నాడు కృష్ణమూర్తి.

"అంటే ఇకమీంచి ఆఫీసుకు క్షణం కూడా లేటు కాకూడదు. లేటైతే రూల్స్ ప్రకారం పనిష్మెంటుంటుంది. అదీ యూరోపియన్ స్టైల్!" అన్నాడు భీమశంకరం.

యూనియన్ నాయకులలో కలకలం ప్రారంభమయింది. ఎక్కడా లేని ఈ యూరోపియన్ సిస్టం తమ ఆఫీసులోనే ఎందుకు ప్రవేశపెట్టాలి అని వారనుకున్నారు. దీన్ని ప్రతిఘటించాలని వారనుకుంటుండగా సుబ్బారావు వారించి కృష్ణమూర్తివైపు తిరిగి, "సర్, మీరు యూరోపియన్ స్టైల్ మన ఆఫీసుకు మేలు చేస్తుందని నమ్మే పక్షంలో మాకేమీ అభ్యంతరం లేదు" అన్నాడు.

వెంటనే యూనియన్ నాయకులలో మళ్ళీ కలకలం ప్రారంభమయింది.

"వీల్లేదు, వీల్లేదు. మా అలవాట్లు క్షణాల్లో మారేవి కాదు. మరే ఉపాయమైనా చూడాలి. మన ఆఫీసులో యూరోపియన్ స్టైల్‌కు మేమంగీకరించం" అన్నారు చాలామంది.

సుబ్బారావు తనవారివంక తీవ్రంగా చూసి, "మీకు నామీద గురి వుంటే, నా తెలివితేటలమీద నమ్మకముంటే నా మాటల్ని వ్యతిరేకించకండి. ఇది నా విన్నపం" అని కృష్ణమూర్తి వైపు తిరిగి, "సర్! మమ్మల్ని క్రమశిక్షణ గురించి కాక పని గురించి తప్పు పట్టండి. లేదా యూరోపియన్ స్టైల్‌కి ఈ క్షణం నుంచే మేము సిద్ధం" అన్నాడు.

"ఏమిటీ! యూరోపియన్ స్టైల్ మీ గురించి ప్రవేశపెడుతుంటే అదేదో మమ్మల్ని బెదిరించడానికన్నట్లు మాట్లాడతావు? మొదట్నుంచీ నీది తిరకాసు బేరమే! ఈ క్షణం నుంచే యూరోపియన్ స్టైల్ మన ఆఫీసులో ప్రవేశపెట్టబడిందనుకో" అన్నాడు భీమశంకరం.

"అయితే మిస్టర్ కృష్ణమూర్తీ! నీ దగ్గర సిగరెట్లుందా?" అన్నాడు సుబ్బారావు లేచి నిలబడి.

"ఉంది" అన్నాడు కృష్ణమూర్తి అతడు మాట్లాడిన పద్ధతికి తెల్లబోతూ.

"అయితే ఒకటిలా పారేయ్" అన్నాడు సుబ్బారావు.

కృష్ణమూర్తి తన జేబులోంచి ప్యాకెట్ తీసి బల్ల మీదుంచి సుబ్బారావు వైపు తోశాడు. సుబ్బారావందులోంచి ఓ సిగరెట్ తీసి పెదాల మధ్య వుంచుకుని ప్యాకెట్ వెనక్కు తోసి భీమశంకరం దగ్గరకు వెళ్ళి, "మిస్టర్ భీమశంకరం! నీ లైటరుతో నా సిగరెట్ వెలిగించిపెడుదూ" అన్నాడు.

"ఏమిటిది?" అన్నాడు భీమశంకరం కోపంగా.

"ఇదా......ఇది యూరోపియన్ స్టైల్. ఈ స్టైల్లో ఉద్యోగులు బాస్‌ని చూస్తే లేచి నిలబడరు. సర్ అనరు. చేతులు కట్టుకుని మాట్లాడరు. అతణ్ణి ఓ స్నేహితుడిలా భావించి ఏమోయ్ అంటారు, సిగరెట్ వెలిగించమంటారు. భుజం తట్టి మాట్లాడతారు..."

సుబ్బారావింకా ఏదో అనబోతుండగా అతడు తన భుజం తడుతున్న అనుభూతి కలిగి, "వద్దు, యూరోపియన్ స్టైల్ మనకొద్దు" అన్నాడు భీమశంకరం.

కృష్ణమూర్తి అతడివంక చూస్తూ అంగీకార సూచకంగా తలూపాడు.

అధికారి తన క్రింది ఉద్యోగుల్ని స్నేహితులుగా కాక బానిసలుగా భావించే ఈ దేశంలో, ఉద్యోగులకు పనివ్వకుండా వారి నుంచి క్రమశిక్షణను మాత్రం కోరే ఈ దేశంలో, ప్రధాన మంత్రి నుంచి సామాన్య పౌరుడి వరకూ తమ అహం కానీ, స్వార్థం కానీ రవంత కూడా త్యాగం చేయలేని ఈ దేశంలో ఎప్పటికైనా యూరప్ సాధించిన ప్రగతి వస్తుందా?..................ఈ కథలోంచే పుట్టిన ఈ ప్రశ్నకు.........సమాధానం కథలోనే లేకపోలేదు.

---

ANSWER TO THE QUESTION OF THE MONTH: (March, 1990) : Ms. Anupama Kattoju, Mahwah, NJ
Q: In What Country Peaches Originated in? A: CHINA.
QUESTION OF THE MONTH (APRIL 1990): K.V.RAO, FLUSING, NY
Q: Apart from 'close relatives of humans', which animal can get leprosy?
(Answer in the next month's issue.

---

# TELUGU FOUNDATION OF TANA

6 Partridge Hill Road • Dover, MA 02030

ANNOUNCEMENT OF TWO SCHOLARSHIPS BY TANA FOUNDATION

Deadline: May 15th, 1990.

The Board of Trustees of Telugu Foundation of TANA are pleased to announce the establishment of two annual merit scholarship awards of $1,000.00 each to eligible high school seniors. The 1990 scholarships shall be awarded at the TANA Youth Conference to be held at St.Louis, MO during the first week of July, 1990.

Eligibility criteria and guidelines to be followed are similar to those used for the National Merit Scholarship Awards.

Additional criteria of demonstrated service to the Telugu ethnic community or propagation of cultural heritage and financial need may also be considered if and when necessary.

Interested students or others may send nominations by contacting your local Telugu Organization's President or one of the following persons: Dr. Ram Nunna, (508) 785-2164 for those living east of Missisippi; Dr. Ramarao Kaza, (314) 822-4417 for those living west of Missisippi; Dr. Jagan Lingamaneni, (708) 747-3342, Chairperson of Scholarship Committee; Dr. K.V. Rao, (718) 886-4647.

Sd/- K.V.Rao
Secretary, TANA Foundation.


When you need to make the right move.




Triveni Gurikar



Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118

DEGNAN BOYLE REALTORS
THE SIGN OF EXPERIENCE

YOUTH FORUM

## ANSWERS TO THIS MONTH'S TELUGU JYOTHI QUESTIONS

K.V.Rao.

1. The oceans offer many natural resources, practically as much as or more than land can offer. Apart from salt andwater, a variety of food is the most important. Fish, mollusk,orthopods, etc and their by products; and on the ocean floors, many valuable minerals such as gold, potassium, magnesium, nickel, iron etc,. On the ocean beds, many plants live and deep inside, gas and oil. Many more unexplored items are there still !
2. Yes. It can be done ecconomically where there are high tides. At the mount of Rhine River in France, there is one such from many years.
3. Waves are rarely higher than 13.2'; during storms/hurricanes, may reach 40'. The highest wave ever recorded is 112', once caused by an earthquak and once caused during a hurricane on the night of 2-6/7-33 in Pacific.
4. The Dead Sea is not dead - and neither it is a sea. It is really a salt lake. Its shores are 1032' below sea level and is the lowest placed sea. The Dead Sea is the world's saltiest body of water, some 7-8 times more salt than seawater. Fish can not live in this water, but micro-organism Halobacterium halobium with its purple pigment enables living cells to photosynthesise, like chlophyll, converting $CO_2$ to glucose. The algae, Dunaliela also lives there, from which petroleum can be made. Thus the Dead Sea is not dead, it is in Drift Rift Valley of Israel-Jordon border
5. Capsian Sea, between Iran and USSR, is the biggest inland lake, and some people do not agree because it contains salt. It is 143,550 sq.miles.
6. The fresh water lake with the greatest surface(and in USA) is Lake Superior with 31,800 sq.mi., with Minn, Wis, and Mich states of USA on one side and Ontario of Canada on another side. The highest navigable lake is Lake Titicaca between Peru and Bolivia; while an unnamed lake at 19,300', a glacial lake, near Mt Everest, and Tibet's Nam Tso at 15,000' height exceed Lake Titicaca (which is at 12,506'). The deepest lake is Ozero Baykal in Siberia at 6365' deep at the deepest.
7. The longest straights in the world are the Tatarsky Proliv between USSR and Sakhalin Is., about 497 mi. long. The Malacca Strights are 485mi long.
8. The narrowest navigable straights are those between Aegean Is. of Euboea and Greece. The gap is only 45 yards at the narrowest.
9. The broadest straights are the Davis Straights between Greenland and Baffin Is, but narrows to 210 miles at one point.
10. Earthquake confined (mostly) to sea is called seaquake. It can be recognised by seisomograph and by tidal waves it produces.
11. Innumerable ! By pollutants, the sea flora is literally killed and the cycle of life is altered. Boats/ships can physically hurt few living creatures, while chemicals, petroleum products etc interfere with every walk of life of the marine animals/plants, starting with their reproduction. Planktons which produce major part of earth's oxygen supplies, is undoubtedly effected by pollutants and garbage dumped into seas. The planktons are food for smaller fish which in turn are food for bigger fish and thus the life cycle is hurt. You know what Exxon Valdez did !
12. Believe it or not, New York City still is the leader.
13. The ocean is shallowest near land. The ocean bed has a gradual slope called the Cotinental shelf, where much of the sea life and other things like oil, are found. At the edge of the shelf, the ocean bed drops off to deep areas of the ocean called the abyss. At the bottom of abyss, one finds deep valleys or trenches. The Marianas Trench in the Pacific Ocean is the deepest point in the world. It is abot 6 miles deep.
14. As above.
15. A reef is a ridge of sand or rock near the surface of water. Coral,which was thought to be a plant, is an animal belonging to the group of jelly fish, sea anemones etc. Coral is a simple organism, a tiny transparent gelatinous body enclosed in atube with an opening at one end, which serves both as a mouth and to send out the wastes. The young ones of the corals, called planulae swim with their whiplike hairs until they reach a suitable anchorage, usually a reef. Coral reefs are best in Italy.
16. Sea temparature is generally colder than earth's temp; the warmest water is near Equator. Highest recorded is from Persian Gulf.

Conitued..

## కృతజ్ఞతలు:

తెలుగు కళా సమితి, ఆంధ్రజ్యోతి వారపత్రిక సహకారంతో నిర్వహించే "1990 చిన్నకథల - వ్యంగ్యచిత్రాల పోటీ" బహుమతుల (Rs, 5,400.00) + Expenses మొత్తం $450.00, మన యావజ్జీవ సంఘ సభ్యులు శ్రీ సి.యస్సీ మురళి, స్వర్ణ చందూరి, CLAREMONT, CA దంపతులు, విరాళంగా ఇచ్చారు. వారికి తెలుగు కళాసమితి, తెలుగు జ్యోతి సంపాదకవర్గము కృతజ్ఞతలను తెలుపుచున్నది. శ్రీ మురళిగారు మన శ్రేయోభిలాషులేగాక, రచయిత, గేయకారులు, విమర్శకులు కూడా. మన పత్రికలో ఆయన రచనలను ప్రచురించాం.

WE ACKNOWLEDGE WITH THANKS THE $450.00 DONATED BY MR. CSC. MURALI & MRS SWARNA CHANDURI (CLAREMONT, CA), OUR LIFEMEMBERS & WELL WISHERS TOWARDS THE TOTAL PROJECT OF "SHORT STORY COMPETITIONS, 1990, CONDUCTED BY TELUGU KALASAMITHI IN COOPERATION WITH ANDHRA JYOTHI WEEKLY.

... TFAS BOARD OF TRUSTEES
TELUGU JYOTHI EDITORIAL COMMITTEE.

## అభిప్రాయవేదిక:

మార్చి 28, 1990

శ్రీ రఘునాథ్ గారికి, - నమస్కారములు.
ఈరోజే తెలుగు జ్యోతి వచ్చింది. గెటప్ చాలా Improve అయింది. చాలా బాగుంది. మీరు ఒంటరిగా తెలుగు కళా సమితికి చేస్తున్న సేవ ప్రశంసనీయం. దాని వెనుకనున్న శ్రమ నాకు తెలుసు. కొద్ది రోజుల్లోనే తెలుగు జ్యోతి ప్రపంచ ఖ్యాతి రావలెనని కోరుతున్నాను. మీకు కావలసిన సహాయం, చేయూత నివ్వడానికి నేనెప్పుడూ సంసిద్ధమే.... మరొక చిన్నవిషయం, "చిన్నకథల - వ్యంగ్యచిత్రాల పోటీకి, I WILL UNDERTAKE THE PROJECT TO FINANCE FULL Rs.5400. మీకు సమ్మతమయితే 5400 రూ.లు. పంపించేస్తాను. మీరు మీ కమిటీ వాళ్ళతో మాట్లాడాలనుకుంటాను. PLEASE LET ME KNOW AS SOON AS YOU CAN. I KNOW THE TIME YOU ARE SPENDING ON TELUGU JYOTHI, LET ME SHARE YOUR BURDEN.

భవదీయుడు: భూపాలం సురేంద్రనాథ గుప్త
BEN GUPTA, DALLAS, TX.

"సహృదయులు శ్రీ గుప్తాగారి చల్లని మాటలకు, ఆయన ఉదారతకు మా కృతజ్ఞతలు. ఈ విరాళం 1991 కథలపోటీకి ఉపయోగిస్తాము. సహాయ సహకారాలందితే మన భాషా, సంస్కృతుల పోషణ, వ్యాప్తి ఎల్లవేళలా జరుగుతుంది ——— కె. ర.
(* పలువురూ సహాయం చేస్తున్నారు కూడా!)

**AN APPEAL:** The Oldage Welfare Center is started by Smt. M. Vara Laxmi in the year 1980. Now, the centre has become self-sufficent and can provide all living facilities for about 50 inmates with the help of philanthropists. The centre would like to start a fund raising programme for the sake of regular feeding to the inmates. The donation si fixed for Rs. 5000/- and the same will be invested in Fixed Deposit, and the interest amount earned is used for regular feeding scheme. The feeding will be arranged on any day according tot he wishes of the donor on his GOTHRA NAMAMS or any of the family member's during the year. The donations will be accepted in the series of Rs.20,000/-, Rs. 15,000/-, Rs. 10,000/- & Rs. 5000/- Therefore, the philanthropists are requested to come forward with their generous donations towards the worthy cause of human care. We will accept the donations in Cash, Checks, Demand Drafts in favor of "OLDAGE WELFARE CENTRE, HYDERABAD."

**MANAGEMENT, OLD AGE WELFARE CENTRE, PLAT NO. 28, HUDA COLONY, MIANPUR, VIA CHANDA NAGAR, HYDERABAD _ 500 138.** FERA Acct No. 010230217 in SB A/C No. 6710 of Andhra Bank, Sultan Bazar, Hyderabad.

---

పై నుదహరించిన సంక్షేమ గృహములో ఇప్పటికి సుమారు 50 మంది దాకా ఉన్నారు. వృద్ధాప్యములో తగిన వసతులు కల్పించడమే ఈ సంస్థ ఉద్దేశ్యము. వున్నవారు కూడా తమకున్న వ్యవధి, శక్తుల పరిమితులలో కొన్ని తయారు చేసి విక్రయించుచున్నారు. ఎందుకైనా వచ్చు ధనమును వారు ఉపాధి కొరకు వినియోగించుచున్నారు. ఈ విషయములో మీరు తగిన సహాయం చేయగలరని ఆశిస్తున్నాను . . . . . . . . . . . కె.ర.

---

Answers to T.J.Questions continued from page no...

17. The largest seas are : South China Sea, Caribbean Sea, Bering Sea, Gulf of Mexico, Sea of Okhotsk, Sea of Japan, Hudson Bay, East China Sea, Andaman Sea, and Black Sea.
18. This is a tricky question. "Deep under" in the ocean is always cold and colder as you go deeper, but in certain areas, where volcanic activity is existing the water will become warmer.
19. See answer to question no. 6.
20. See answer to question no. 4.

# పరిచయం

జీవితం ఒక రైలు ప్రయాణం లాంటిది. ఇందులో ఎన్నో మజిలీలు. ఎన్నో అనుబంధాలు. ఎన్నో మరపురాని సంఘటనలు.... ఆమె నన్ను మరచిపోవచ్చు కాని. నేనుమటుకు మరువలేను ఏం జరిగిందంటే ........"

అవి వానాకాలం రోజులు....

ఆరోజు కంపార్ట్‌మెంట్ అంతా దరిదాపు ఖాళీగా వుంది. బహుశా పిల్లల సెలవులయిపోవటం వలన, బిజినెస్ సీజన్ కాకపోవటంవలన గామోసు. కంపార్ట్‌మెంట్‌లో చాల కొద్ది మంది మటుకే ఉన్నారు. రైలు స్పీడు తగ్గింది. మెల్లగా స్టేషన్ చేరింది.

'లోవాల చిక్కీ' 'లోవాలచిక్కీ'. అబ్బాయి గట్టిగా అరుస్తున్నాడు. అప్పుడే 'లోనవాల' వచ్చేసిందనుకొన్నాను. ఇంతలో ఒక అమ్మాయి హడావిడిగా, కిటికీ ప్రక్కనున్న ఎదురు సీటులో వచ్చి కూర్చుంది. అమ్మాయి అమ్మా, నాన్న అనుకుంటాను అన్ని జాగ్రత్తలు చెపుతున్నారు. అపరిచయస్థులతో మాట్లాడవద్దని చేతులు పైకి పెట్టద్దని ఆమె 'అలాగే ... అలాగే' అంటూ సూటుకేసు దగ్గరగా జరుపుకుంది.

ప్రపంచమే ఒక ఉద్యానవనం. రంగు రంగుల పూలతో, తీగలతో, మొక్కలతో, చెట్లతో తోటలు అందాలు వెదజల్లుతున్నట్లే ఈ జనావళిలో కూడా చిత్ర, విచిత్ర వేషధారులు, భాషలు, హావభావాలు.... గమనిస్తుంటే చాల విచిత్రంగా, సరదాగా వుంటుంది. సప్త రంగులతో, కళాకాంతులతో నిండిన ఈ ప్రపంచాన్ని చూసి ఆనందించే వాళ్ళెందరు? పసిమి కాంతులీను బంతిపూలను, ముద్ద మందారాలను చూసి భగవంతుని సృష్టిని మెచ్చుకొనేవాళ్ళు కొందరే ఉంటారు. సర్వేంద్రియాలలో కళ్ళు చాల ముఖ్యమయినవి. కళ్ళులేని జీవితం చాల కష్టం. అదొక అగాథం.... శూన్యం!

యుద్ధంలో గాయపడిన నా కళ్ళు మళ్ళీ ఈ జగత్తును చూడటానికి పనికిరాకుండా పోయాయి. ఇప్పుడు చెవులే నా కళ్ళు! శబ్దం, వాసన, రుచి.... వీటినిబట్టి ఏంజరుగుతోందో ఏదేమిటో తెలుస్తోంది.

చప్పుడునిబట్టి ఆ అమ్మాయి గాజు గాజులు రెండు చేతులకూ వేసుకుందని గ్రహించాను. గొంతు బాగుంది. మనిషి కూడా బాగుండచ్చు!

"మీరుకూడా బొంబాయి వస్తున్నారా?" అని అన్నాను. చిన్న ఊపుతో బయల్దేరిన రైలు వేగం పుంజుకుంది.

"..............."

బహుశ అపరిచయస్థులతో మాట్లాడద్దని చెప్పిన విషయం ఆ అమ్మాయికి గుర్తుండచ్చు.

"మీరుకూడా బొంబాయి వస్తున్నారా?" గొంతు కాస్త హెచ్చించి అడిగాను.

"క్షమించండి. నన్నడిగారనుకోలేదు" తియ్యగా, నెమ్మదిగా వుంది ఆమె స్వరం.

"భలేవారే, బొంబాయివెళ్ళే రైలు ఎక్కినప్పుడు అక్కడికి వస్తున్నారా అని అడగటం తప్పేననుకోండి". సంభాషణ కొంత సాగిద్దామని అన్నాను.

"అబ్బే దానిదేముందండి నేను దాదర్ వరకు వస్తున్నాను. అక్క, బావ స్టేషన్‌కి వస్తామని క్రిందటి వారం ఉత్తరం వ్రాశారు. మీరు బొంబాయిలో ఎక్కడుంటారు?" అందామె.

"జుహూ బీచ్ దగ్గర మా అన్నగారిఇల్లు ఉంది. మా అన్న దగ్గర కొన్నాళ్ళు ఉందామని వెళ్తున్నాను." సిగరెట్టు వెలిగించుకుంటూ అన్నాను.

"ఓహ్! జుహూ బీచ్ దగ్గర మీ ఇల్లు. చాలా అదృష్టవంతులండి. రోజూ బీచ్‌కి వెళ్ళచ్చు. సంధ్యాసమయంలో ఎంత బాగుంటుందండి. ఒంటెమీదకూర్చుని తిరుగుతూ ఉంటే చాల సరదాగాఉంటుంది "చిన్ననాటి విషయాలు గుర్తుచేసుకుంటూ అంది.

"వర్షం చాల బాగా పడుతోంది" అన్నాను కిటికీ షట్టర్సు కిందికి లాగుతూ.

"ఊఁ" అందామె.

ఈసారి కాస్త ధైర్యం చేసి "మీరు బాగుంటారండి" అన్నాను. నల్ల కళ్ళజోడు కొంచెం పైకి సర్దుకొంటూ.

"థాంక్స్. చాల మంది అలాగే అంటారు" అంది ఆమె.

ఈమె నిజంగానే బాగుంటుంది కామోసు అనుకున్నాను పొడుగుపాటి జడ. తీరయిన ముఖం. విశాలమైన నేత్రాలు. దానిమ్మ గింజల్లాంటి పళ్ళు. చెంగావి రంగు చీర కట్టుకున్న అందమయిన అమ్మాయి నాకు అంతర్లీనంగా కనిపించింది.

"...........!?"

"...........!?"

వాన పూర్తిగా తగ్గిపోయినట్లుంది. ఆ అమ్మాయి కిటికీ షట్టర్సు పైకి ఎత్తింది. ఇంతలో దాదర్ స్టేషన్ వచ్చేసింది. ప్రయాణం తొందరలో ముగిసినందుకు నాలో నేను సంతోషించాను. ఆ అమ్మాయి బావ సూట్‌కేస్ తీసుకుని నడుస్తుండగా "వస్తానండి" అని చెప్పి ఆఅమ్మాయిరైలు దిగి వెళ్ళిపోయింది.

ఇంతలో ఇంకొక వ్యక్తి వచ్చి ఎదురు సీటులో కూర్చున్నాడు. అతను మాట్లాడే భాషను బట్టి, తెలుగు రాదనుకొన్నాను. కుతూహలంతో అడిగాను. "అభీ ఏక్ లడ్‌కీ యహాఁసే చలీ గయీనా! ఓ కైసీ హై?"

"బహుత్ సుందర్ లడ్‌కీ హై", తమలపాకు నములుతూ అన్నాడు

"పర్ క్యా ఫాయిదా, ఓ అంధీ హై" అన్నాడు.

రైలు భారంగా బయల్దేరి వి. టి.ని చేరకోటానికి వేగం పెంచుకుంది. నాకు చాలా బాధ అనిపించింది. ఆలోచనలమీద ఆలోచనలు సముద్రపు కెరటాల వలె ఒకదానిమీద ఒకటి రావటం మొదలుపెట్టాయి. విశాలమయిన నేత్రాలు... తీరైన ముఖం ....పసిమిఛాయ .... దానిమ్మ గింజల్లాంటి పళ్ళు.... చెంగావి రంగు చీర....పొడుగైన జడ.... ఆలోచనల నుంచి తేరుకొనేలోగా "విక్టోరియా టెర్మినస్" స్టేషన్ వచ్చేసింది.

—వి. ఎ. మాణిక్యాంబ

తెలుగు జ్యోతికి మీ రచనలను పంపండి. మీ పిల్లలను కూడా ప్రోత్సహించి, రచనలను వ్రాయమనండి.

—కె.ర.


ఎన్నో సంవత్సరాల అనుభవంతో

IATA

With Best Compliments From

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

SKYLINE INTERNATIONAL TRAVEL CORP.
307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

All domestic and International Travel.
Prompt and Excellent Service.
Competative Air Travel Fares.

For more information please call:-
Mr.VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

## JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*

## ıcial Services

*ïswam*

-4860 25 Mechanic Street
·9312 Red Bank, NJ 07701

of experienced advisors dedicated to the
sonal, Business, and Employer ) quality
**surance** Services.

**Mutual Life** and a large number of other
Firms.

| ENT PRODUCTS | RETIREMENT PLANS |
|---|---|
| ırket Funds | *IRA and Keogh Plans |
| Bonds | *Pension Plan |
| nds | *Profit Sharing Plan |
| ıpon Bonds | *401(k) Plan |
| | **Annuities** |
| | *Funding Options* |
| | - Securities and CDs |

**e that you are getting the best.**

**ıancial well-being of our clients.**

## Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

## XOTIC INDIAN CUISINE

ıentic Indian Tandoori Entrees Brought Sizzling
ıur Table From Our Charcoal Clay Ovens

FOOD • VEGETARIAN • MEAT DISHES
pared With Mild, Medium Or Hot Spices
d "VERY GOOD" By The N.Y. TIMES 1987

## 539-7433

9 Washington Street, Morristown
(Route 24 West)

38

*WE ARE PLEASED TO ANNOUNCE THAT.....*

# MRS. AMBA RAO

An accomplished Veena Artist started giving Classes in New Jersey on Saturday and Sunday.

*For Information Please Call:*

**718-463-5472 (NY)**

**201-464-4159 (NJ)**



Mrs. Amba Rao has been teaching Veena for the last 10 years in New York City. She has given numerous performances in the tri-state area. She is an active social worker in our community.

## *The Fastest Way For Your Savings To Grow...*

**Earn highest interest**

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

**Fast, efficient service**

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

**It's easy to bank with SBI**

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

**You can benefit by banking with SBI**

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam
Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service